జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాపాలన

NEWS IS RIGHT

Published from Hyderabad, Vishakhapatnam, Vijayawada*

చదవండి... చదివించండి... చందాదారులుగా చేరండి...
జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాపాలన
న్యూస్ ఈజ్ రైట్
6-2-29/3/12, 3వ అంతస్థు,
దౌలత్ ప్లాజా, లక్డీకాపూల్, హైదరాబాద్ - 004
వివరాలకు సంప్రదించండి : 8886022523

సంపుటి 12 సంచిక 129 విశాఖపట్నం ఆదివారం 24 జనవరి 2021 8 పేజీలు వెల : 5.00

# దేశానికి బెంగాల్ అమూల్య సంపదనిచ్చింది

## స్వాతంత్ర్య సంగ్రామానికి నేతాజీ కొత్త దిశనిచ్చారు : ప్రధాని మోదీ



**కోల్‌కతా, జనవరి 23 (ప్రజా పాలన) :** బెంగాల్ భూమి నేతాజీ సుభాష్ చంద్రబోస్ సహా ఎంతో మంది మహోన్నత వ్యక్తులను దేశానికి అందించిందని ప్రధాని నరేంద్ర మోదీ పేర్కొన్నారు. స్వాతంత్ర్య సమరయోధుడు నేతాజీ సుభాష్ చంద్రబోస్ 125వ జయంతి సందర్భంగా శనివారం కోల్‌కతాలోని విక్టోరియా మెమోరియల్‌లో నిర్వహించిన కార్యక్రమానికి ఆయన హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో బెంగాల్ సీఎం మమతా బెనర్జీ, గవర్నర్ జగదీప్ ధన్‌కర్ కూడా హాజరయ్యారు. నేతాజీ 125వ జయంతిని పురస్కరించుకుని ఆయన స్మారకంగా స్టాంపు, నాణెం ను విడుదల చేస్తూ.. ప్రతిఏటా ఆయన జన్మదినాన్ని పరాక్రమ్ దివస్‌గానే జరుపుకొంటామని మోదీ స్పష్టం చేశారు. దేశాన్ని 'ఆత్మనిర్భర్ భారత్'గా తీర్చిదిద్దే క్రమంలో 130కోట్ల మంది భారతీయులను ఏ శక్తీ ఆపలేదని మోదీ స్పష్టం చేశారు. 'దేశానికి స్వాతంత్ర్యం కల్పించేందుకు నేతాజీ చేసిన త్యాగాలు మరువలేనిది. కాబట్టి ప్రతి భారతీయుడు ఆయనకు రుణపడి ఉంటాడు. ప్రపంచ దేశాల ముందు నేడు భారత్‌ను ఆయన గర్వించే విధంగా చేశారు. నేతాజీ దృఢమైన భారత్ గురించి కలలు కన్నారు. ఆయన కలలు కన్న మార్గంలో నేడు ఎల్ఏసీ నుంచి ఎల్ఓసీ వరకు పటిష్ఠంగా తయారైంది. ఈ రోజు నిర్మితమైన ఈ కొత్త భారతదేశాన్ని చూస్తే నేతాజీ భావన ఎలా ఉండేదో. ప్రపంచం మహిళల ప్రాథమిక హక్కుల గురించి చర్చిస్తున్న సమయంలోనే.. నేతాజీ భారత్‌లో ఝాన్సీ రాణి వంటి వీరనారీమణులతో స్వాతంత్ర్య సంగ్రామం కోసం రెజిమెంట్‌ను తయారు చేశారు. వారికి శిక్షణ ఇచ్చి దేశం కోసం పాటు పడేలా తయారు చేశారు' అని మోదీ ఆయన సేవల్ని కొనియాడారు. బెంగాల్ గురించి మాట్లాడుతూ.. ఈ భూమి దేశానికి అన్ని రంగాల్లో వెలకట్టలేని సంపదను ఇచ్చిందన్నారు.

'నేతాజీ వంటి మహోన్నత వ్యక్తిని కన్న ఈ నేలకు నేను వందనాలు చేస్తున్నా. ఆయన దేశంలోని ప్రతిఒక్కరికీ స్ఫూర్తిదాయకమే. ఆయన త్యాగాల్ని, సేవల్ని గుర్తుపెట్టుకోవడం మన విధి. మన దేశానికి జాతీయ గీతాన్ని అందించింది కూడా ఈ భూమే' అని మోదీ పేర్కొన్నారు. దేశంతో పాటు బెంగాల్‌ను 'సోనార్ బంగ్లా'గా తీర్చిదిద్దుకోవాల్సిన అవసరం ఉందని అన్నారు.

## వెంకట్రామిరెడ్డిపై చర్యలు తీసుకోండి: ఎస్ఈసీ



**అమరావతి, జనవరి 23 (ప్రజా పాలన) :** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల సమాఖ్య అధ్యక్షుడు వెంకట్రామిరెడ్డి వ్యాఖ్యలపై రాష్ట్ర ఎన్నికల కమిషనర్ నిమ్మగడ్డ రమేశ్ కుమార్ అభ్యంతరం వ్యక్తం చేశారు. వెంకట్రామిరెడ్డి చేసిన వ్యాఖ్యలపై డీజీపీ గౌతం సవాంగ్‌కి ఎస్ఈసీ లేఖ రాశారు. ప్రాణహాని కలిగిస్తానంటూ చేసిన వ్యాఖ్యలు తీవ్రంగా ఉన్నాయని.. వెంటనే వెంకట్రామిరెడ్డిపై చర్యలు తీసుకోవాలని లేఖలో పేర్కొన్నారు. అంతేకాకుండా వెంకట్రామిరెడ్డి కదలికలపై నిఘా ఉంచాలని డీజీపీని కోరారు.

## పిలిచి అవమానించారు.. మాట్లాడను : మమత



**కోల్‌కతా, జనవరి 23 (ప్రజా పాలన) :** విక్టోరియా మెమోరియల్ వేదికగా జరిగిన సుభాష్ చంద్రబోస్ జయంత్యుత్సవ కార్యక్రమంలో పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ ఒకింత అసహనానికి లోనయ్యారు. తనకు అవమానం జరిగిందంటూ మాట్లాడేందుకు నిరాకరించారు. నేతాజీ 125 జయంతిని పురస్కరించుకుని స్థానిక విక్టోరియా మెమోరియల్ వేదికగా శనివారం మిగతా 2లో..

## టీడీపీకి తొత్తులా వ్యవహరిస్తున్న నిమ్మగడ్డ


### మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి



**అమరావతి, జనవరి 23 (ప్రజాపాలన) :** సుప్రీంకోర్టులో తీర్పు రాకముందే నోటిఫికేషన్ ఇచ్చిన నిమ్మగడ్డ టీడీపీకి తొత్తులా వ్యవహరిస్తున్నారని మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి అన్నారు. వాక్సినేషన్ పూర్తి కాకుండానే ఎన్నికలు ఎలా నిర్వహిస్తారని ప్రశ్నించారు. సుప్రీంకోర్టు ఇచ్చే తీర్పును బట్టి ప్రభుత్వ నిర్ణయం ఉంటుందని ఆయన స్పష్టం చేశారు. మత విద్వేషాలను రెచ్చగొట్టేందుకు ప్రతిపక్షాలు యత్నిస్తున్నాయని, ఆలయాలపై దాడుల వెనుక చంద్రబాబు పాత్ర ఉందని మంత్రి వెల్లంపల్లి అన్నారు. ఏడాదిలోగా రామతీర్థంలో రాములవారి విగ్రహాన్ని ప్రతిష్ఠిస్తామన్నారు. హిందువుల గురించి మాట్లాడే అర్హత పవన్‌కళ్యాణ్‌కు లేదన్నారు. ప్రజలు, అధికారుల ప్రయోజనాలను నిమ్మగడ్డ పక్కన పెట్టారని, చంద్రబాబు కోసమే నిమ్మగడ్డ పనిచేస్తున్నారని పేర్కొన్నారు. ఇప్పటికే స్థానిక సంస్థల ఎన్నికలపై సుప్రీంకోర్టులో పిటిషన్ వేశామన్నారు. వ్యాక్సిన్ పూర్తయ్యే వరకూ ఎన్నికలు వాయిదా వేయాలని కోరినా ఎస్ఈసీ ఏకపక్ష నిర్ణయం తీసుకోవడంపై డిప్యూటీ సీఎం అంజాద్ బాషా మండిపడ్డారు. నిమ్మగడ్డ కేవలం చంద్రబాబు డైరెక్షన్‌లోనే పనిచేస్తున్నారని దుయ్యబట్టారు. సీఎం మిగతా 2లో..

## చైనా దళాలను ఉపసంహరిస్తేనే...భారత్ వెనక్కి

### రాజ్‌నాథ్ సింగ్



న్యూఢిల్లీ జనవరి 23 (ప్రజాపాలన) : సరిహద్దుల నుంచి చైనా తమ దళాలను ఉపసంహరించనంత వరకు తాము కూడా దళాలను వెనక్కి పంపించమని రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ తెలిపారు. ఓ మీడియా సంస్థకు ఇచ్చిన ఇంటర్వ్యూలో ఆయన ఈ అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. లడాఖ్ సరిహద్దులో చైనాతో ప్రతిష్టంభన నెలకొన్న విషయం తెలిసిందే. అయితే ఆ సమస్యను చర్చల ద్వారా పరిష్కరించే నమ్మకం ఉన్నట్లు ఆయన తెలిపారు. సరిహద్దుల్లో భారత్ తన మౌలికసదుపాయాలను అత్యంత వేగంగా అభివృద్ధి చేస్తున్నట్లు మంత్రి రాజ్‌నాథ్ చెప్పారు. అయితే చైనా కొన్ని ప్రాజెక్టులను అడ్డుకుంటోందన్నారు. దళాల సంఖ్యను తగ్గించబోమని, చైనా ఆ ప్రక్రియ మొదలుపెట్టనంత వరకు తాము కూడా దళాలను తగ్గించమని మంత్రి వెల్లడించారు. చైనాతో జరుగుతున్న చర్చలకు డెడ్‌లైన్ లేదన్నారు. ఆసమస్యకు తేదీని ఖరారు చేయలేమన్నారు. చర్చలతో సమస్య పరిష్కృతమవుతుందన్న నమ్మకం ఉందన్నారు. అరుణాచల్ ప్రదేశ్‌లో చైనా ఓ గ్రామాన్ని నిర్మిస్తున్నట్లు వస్తున్న వార్తలపైన కూడా మంత్రి స్పందించారు. ఆ నిర్మాణం చాలా ఏళ్ల నుంచి సాగుతున్నట్లు చెప్పారు.

## ఎన్నికలు జరిగితే కరోనా విజృంభణ ఖాయం.. : విజయసాయి



**అమరావతి, జనవరి 23 (ప్రజా పాలన) :** ఏపీలో పంచాయతీ ఎన్నికలపై దుమారం కొనసాగుతోంది. ప్రభుత్వం, ఉద్యోగ సంఘాలు వద్దంటున్నా.. ఎస్ఈసీ నిమ్మగడ్డ రమేష్ మాత్రం ఇవాళ ఉదయం తొలిదశ పంచాయతీ ఎన్నికల నోటిఫికేషన్ విడుదల చేశారు. మధ్యాహ్నం ఎన్నికల గురించి ఇవాళ ప్రభుత్వ అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. కానీ ఈ సమావేశానికి సీఎస్, డీజీపీ, పంచాయతీరాజ్ శాఖ కార్యదర్శి డుమ్మా కొట్టారు. అటు ఉద్యోగ సంఘాల నేతలు కూడా ఎస్ఈసీ తీరుపై భగ్గమంటున్నారు. కరోనా సమయంలో ఎన్నికలు పెట్టి మా ప్రాణాలతో చెలగాటమాటొద్దని మిగతా 2లో..

## రాంబాబుని ప్రభుత్వం సస్పెండ్ చేయగలదా...కనీసం మందలించగలరా?

### జనసేన అధినేత పవన్‌కళ్యాణ్



**ఒంగోలు, జనవరి 23 (ప్రజా పాలన) :** జనసేన కార్యకర్త వెంగయ్య మరణంతో వైసీపీ పతనం స్టార్ట్ అయ్యిందని జనసేన అధ్యక్షుడు పవన్ కళ్యాణ్ అన్నారు. ఊరికి రోడ్డు అడిగితే జనసేన కార్యకర్త వెంగయ్యని వైసీపీ నాయకులు చంపేశారని ఆరోపించారు. ప్రజాప్రతినిధులు వారి కుటుంబాలు బాగుండాలనుకుని ప్రశ్నించే వారిని చంపేస్తారా అని పవన్ ప్రశ్నించారు. వైసీపీ ప్రభుత్వానికి 151 సీట్లు ఇస్తే ఒక బిడ్డకి తండ్రిని లేకుండా చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. గిద్దలూరు వైసీపీ ఎమ్మెల్యే అన్నా రాంబాబుని ప్రభుత్వం సస్పెండ్ చేయగలదా... కనీసం మందలించగలరా అని ప్రశ్నించారు. వెంగయ్య మరణానికి కారణమైన వారిపై ఇప్పుడు చర్యలు తీసుకోకపో తే.. జనసేన అధికారంలోకి వచ్చిన తరువాత చర్యలు తప్పవని హెచ్చరించారు. ఒంగోలులో జనసేన కార్యకర్త వెంగయ్య కుటుంబ సభ్యులను పవన్ కళ్యాణ్ పరామర్శించారు. వెంగయ్య కుటుంబానికి జనసేన తరపున 8.5 లక్షలు ఆర్థిక సాయం అందించారు. వెంగయ్య భార్య, కుటుంబ సభ్యులతో కలిసి జిల్లా ఎస్పీ సిద్దార్థ కౌశల్ ని కలిశా రు. వెంగయ్య మృతికి కారకులపై కఠిన చర్యలు తీసుకోవాలని ఎస్పీని కోరారు.

## విషమంగానే లాలూ.. ఎయిమ్స్‌కు తరలింపు!



**న్యూఢిల్లీ, జనవరి 23 (ప్రజా పాలన) :** దాణా కుంభకోణంలో జైలు శిక్ష అనుభవిస్తున్న రాష్ట్రీయ జనతాదళ్ అధినేత, బిహార్ మాజీ ముఖ్యమంత్రి లాలూ ప్రసాద్ యాదవ్ ఆరోగ్యం మరింత క్షీణించింది. దీంతో శనివారం సాయంత్రం ఆయనను దిల్లీలోని ఎయిమ్స్‌కు తరలించనున్నట్లు రాంచీ ఆసుపత్రి వర్గాలు వెల్లడించాయి. దాణా కుంభకోణంలో దోషిగా తేలడంతో 2017 డిసెంబరు నుంచి రాంచీ జైలులో శిక్ష అనుభవిస్తున్న లాలూ.. చాలా కాలంగా పలు రకాల వ్యాధులతో బాధపడుతున్నారు. అయితే ఊపిరితిత్తులకు ఇన్ఫెక్షన్ సోకడంతో గురువారం ఆయన ఆరోగ్యం ఆందోళనకరంగా మారింది. దీంతో వెంటనే ఆయనను రిమ్స్ ఆసుపత్రికి తరలించిన జైలు అధికారులు.. లాలూ కుటుంబసభ్యులకు సమాచారమిచ్చారు. ఆసుపత్రిలో లాలూకు మిగతా 2లో..

## అధికారం తప్ప.. బాధ్యతలు పట్టవా..?

### మంత్రి బొత్స సత్యనారాయణ



**నెల్లూరు, జనవరి 23 (ప్రజాపాలన) :** ఎస్ఈసీ నిమ్మగడ్డ రమేష్‌కుమార్‌కు అధికారం తప్ప.. బాధ్యతల గురించి పట్టించుకోవడం లేదని రాష్ట్ర మున్సిపల్ శాఖ మంత్రి బొత్స సత్యనారాయణ మండిపడ్డారు. శనివారం ఆయన నెల్లూరులో మీడియా సమావేశంలో మాట్లాడుతూ, మిగతా 2లో..



## అధికారం తప్ప.. బాధ్యతలు పట్టవా..?

(మొదటిపేజీ తరువాయి)

ఎస్ఈసీకీ అధికారంతో పాటు బాధ్యతలు కూడా ఉంటాయని.. అధికారాన్ని, బాధ్యతలను సమన్వయం చేసుకోవాలని ఆయన హితవు పలికారు. ఫ్రంట్‌లైన్ వారియర్స్‌కు వ్యాక్సిన్ తప్పనిసరని ప్రధాని చెప్పారు. ప్రజారోగ్యం ప్రభుత్వానికి ప్రధాన బాధ్యత అని తెలిపారు. ఓ రాజకీయ నేతలా నిమ్మగడ్డ వ్యవహరిస్తున్నారని.. వ్యక్తిగత అవసరాల కోసమే ఆయన పనిచేస్తున్నారని దుయ్యబట్టారు. ప్రజల ప్రాణాలే ముఖ్యమని ప్రభుత్వం చెబితే పట్టించుకోవడం లేదు.. రేపు ఏదైనా జరిగితే బాధ్యత ఎవరిదని మంత్రి బొత్స ప్రశ్నించారు.

**ఎవరి మెప్పు కోసం..?**

"గతంలో గోపాల కృష్ణ ద్వివేది ఎంత పకడ్బందిగా ఎన్నికలు నిర్వహించారో మీకు తెలుసు. నిమ్మగడ్డ రమేష్ వ్యక్తిగత స్వార్థం, పరిచయాల కోసం రాజ్యాంగాన్ని ఉపయోగించుకుంటున్నారు. ఎవరి కోసం ఈ ఎన్నికలు. గతంలో మేము ఎన్నికలు నిర్వహించమంటే ఎందుకు పెట్టలేదు. చంద్రబాబు మీ స్నేహితుడని, సామాజిక వర్గమని ఎన్నికలు పెట్టలేదా.. ఇప్పుడు ఈ ఎన్నికలు మీకు పదవిచ్చిన చంద్రబాబు మెప్పు పొందడానికా..? చంద్రబాబుతో నిమ్మగడ్డ రమేష్ లాలూచి పడ్డారు. ఎన్నికలు మూడు నెలల వాయిదా వేయడం వల్ల ఏలాంటి నష్టం లేదు. ప్రభుత్వ నిర్ణయానికి వ్యతిరేకంగా పని చేయడం ఎంత వరకు కరెక్టు. రాజ్యాంగ వ్యవస్థలో నిమ్మగడ్డ వంటి వ్యక్తులు ఉండటం చాలా దురదృష్టం. సుప్రీంకోర్టు తీర్పు వచ్చిన తర్వాతే ప్రభుత్వ నిర్ణయం ఉంటుంది. రాష్ట్రంలో ప్రతి విషయానికి చంద్రబాబు అల్లకల్లోలం సృష్టిస్తున్నారని" మంత్రి బొత్స సత్యనారాయణ నిప్పులు చెరిగారు.

## టీడీపీకి తొత్తులా వ్యవహరిస్తున్న నిమ్మగడ్డ

(మొదటిపేజీ తరువాయి)

జగన్ పాలన చూసి ఓర్వలేకపోతున్నారని, రాజకీయ ఉనికి కోసం ప్రతిపక్షాలు నీచంగా వ్యవహరిస్తున్నాయన్నారు. ప్రభుత్వ సూచనలు, ఉద్యోగుల అభ్యర్థనలు తోసిపుచ్చి ఎన్నికలు నిర్వహించడం ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేయడమే అవుతుందని మంత్రి శంకర్‌నారాయణ అన్నారు. నిమ్మగడ్డ ఏకపక్ష నిర్ణయం నిరంకుశత్వానికి అద్దం పడుతోందని, వ్యాక్సినేషన్ సమయంలో ఎన్నికల నిర్వహణ సరికాదని మంత్రి అభిప్రాయపడ్డారు.

## పిలిచి అవమానించారు.. మాట్లాడను : మమత

(మొదటిపేజీ తరువాయి)

ఓ కార్యక్రమం ఏర్పాటు చేశారు. ప్రధాని మోదీ, గవర్నర్ జగ్‌దీప్ ధన్‌కర్ తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడేందుకు మమతను ఆహ్వానించారు. అయితే, ఆమె వేదికపై చేరుకునే సమయంలో కొందరు పెద్దఎత్తున మోదీకి మద్దతుగా నినాదాలు చేశారు. అలాగే 'జై శ్రీరామ్' అంటూ నినదించారు. దీంతో మమత అసహనానికి గురయ్యారు. "ఇదేమీ రాజకీయ పార్టీ ఏర్పాటు చేసిన కార్యక్రమం కాదు.. ప్రభుత్వ కార్యక్రమం. ఇలాంటి చోట హుందాగా వ్యవహరించాలి. నేతాజీకి సంబంధించి కోల్‌కతాలో ఈ కార్యక్రమం ఏర్పాటు చేసిన ప్రధాని మోదీకి, సాంస్కృతిక శాఖ మంత్రికి కృతజ్ఞతలు. నాకు అవమానం జరిగింది. ఇంతకంటే నేనేమీ మాట్లాడను. జై హింద్.. జై బంగ్లా" అంటూ తన ప్రసంగాన్ని ముగించి వెనుదిరిగారు.

## ఎన్నికలు జరిగితే కరోనా విజృంభణ ఖాయం.. : విజయసాయి

(మొదటిపేజీ తరువాయి)

మండిపడుతున్నారు. మరి ఇలాంటి పరిస్థితుల్లో అసలు ఎన్నికలు జరుగుతాయా? లేదా? అన్న ప్రశ్నలు వినిపిస్తున్నాయి. ఎన్నికలకు సంబంధించి ఏపీ ప్రభుత్వం, ఎస్ఈసీ మధ్య మాటల యుద్ధం జరుగుతున్న వేళ.. వైసీపీ ఎంపీ విజయసాయిరెడ్డి ఆసక్తికరమైన వ్యాఖ్యలు చేశారు. కేరళలో ఒకప్పుడు కరోనా కేసులు సింగిల్ డిజిట్‌కు వచ్చాయని..కానీ స్థానిక సంస్థల ఎన్నికల తర్వాత కరోనా కేసులు భారీగా పెరిగాయని ట్వీట్ చేశారు. కేరళలో ప్రతి రోజు సగటున 6వేల కేసులతో పాటు 20 మరణాలు నమోదవుతున్నాయని పేర్కొన్నారు విజయసాయిరెడ్డి. ఏపీలోనూ అదే పరిస్థితి వస్తుందని హెచ్చరించారు. ఏపీ ఎస్ఈసీ నిమ్మగడ్డ రమేష్ కుమార్ శనివారం ఉదయం తొలిదశ పంచాయతీ ఎన్నికల నోటిఫికేషన్ విడుదల చేశారు. విజయనగరం, ప్రకాశం మినహా మిగిలిన 11 జిల్లాల్లో తొలి విడత ఎన్నికలు నిర్వహించనున్నట్లు తెలిపారు. తొలి విడతకు జనవరి 25 నుంచి నామినేషన్ల స్వీకరించనుండగా.. ఫిబ్రవరి 5వ తేదీన పోలింగ్ జరుగుతుందని చెప్పారు. ఎన్నికల జాబితా సకాలంలో అందించడంలో పంచాయతీరాజ్ అధికారులు విఫలమయ్యారని అన్నారు. అందుకె తప్పనిసరి పరిస్థితుల్లో 2019 ఓటర్ల జాబితాతోనే ఎన్నికలు నిర్వహిస్తున్నామని చెప్పారు.

## విషమంగానే లాలూ.. ఎయిమ్స్‌కు తరలింపు!


(మొదటిపేజీ తరువాయి)

కొవిడ్ పరీక్ష జరపగా.. నెగెటివ్ వచ్చినట్లు వైద్యులు తెలిపారు. అయితే ఆయన ఆరోగ్య పరిస్థితి విషమంగానే ఉం డటంతో దిల్లీలోని ఎయిమ్స్ ఆసుపత్రికి తరలించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. లాలూను దిల్లీకి తీసుకెళ్లాలంటే జైలు అధికారులు స్థానిక కోర్టు నుంచి అనుమతి తీసుకోవాల్సి ఉంటుంది. ఆ ప్రక్రియ పూర్తయిన తర్వాత ఆయనను ఎయిమ్స్‌కు తరలించే అవకాశముంది. ఇప్పటికే లాలూ భార్య రబ్రీదేవి, కుమార్తె మీసా భారతి, కుమారుడు తేజస్వీ యాదవ్ రాంచీ చేరుకున్నారు. తన తండ్రికి మెరుగైన చికిత్స అందించాలని ఝార?ండ్ ముఖ్యమంత్రి హేమంత్ సోరెన్‌ను కోరినట్లు తేజస్వీ తెలిపారు.

## పట్టాలు దాటుతూ ఇద్దరు యువకుల మృతి

**ఏలూరు, జనవరి 23 (ప్రజాపాలన) :** పశ్చిమగోదావరి జిల్లా ఏలూరు మూడో పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలో పట్టాలు దాటుతుండగా రైలు ఢీకొట్టడంతో ఇద్దరు మృతిచెందారు. ముగ్గురు యువకులు కొత్త బస్టాండ్ వెనకున్న రైలు పట్టాలు దాటుతున్న సమయంలో రైలు వేగంగా దూసుకొచ్చింది. వారిలో ఒకరు ట్రాక్ మీద నుంచి పక్కకు దూకేయగా.. మిగతా ఇద్దరిని రైలు ఢీకొంది. ప్రమాదంలో ఇద్దరి శరీరాలు ఛిద్రమై అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయారు. మృతులు తంగేళ్ల మూడికి చెందిన సిద్ధూ, కొత్తపేటకు చెందిన భరత్‌గా పోలీసులు గుర్తించారు.

# విద్యార్థుల భవిష్యత్తుకు శరాఘాతం జీవో నెం.77



- జీవోను తక్షణమే ఉపసంహరించుకోవాలి
- విద్యార్థులపై పెట్టిన అక్రమ కేసులు ఎత్తేయాలి
- నారా చంద్రబాబు నాయుడు

**విజయవాడ జనవరి 23 (ప్రజాపాలన) :** తమ హక్కులు, సమస్యలపై నిరసన తెలియజేసే హక్కు ప్రతి విద్యార్థికి ఉంటుంది. ఆ హక్కును కూడా కాలరాసేలా జగన్ రెడ్డి వ్యవహరిస్తున్నారని టీడీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆరోపించారు. జీవో నెం.77ను ఉపసంహరించాలని కోరుతూ శాంతియుతంగా ఆందోళన చేసిన టీఎన్ఎస్ఎఫ్ నాయకులను అరెస్టు చేసి ఇప్పటి వరకు విడిచిపెట్టకుండా వేధించడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని అయన అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం తీసుకొచ్చిన జీవో నెం.77 విద్యార్థుల జీవితాలకు శరాఘాతంగా మారుతోంది. కేజీ టూ పీజీ ఉచిత విద్య అంటూ ఊదరగొట్టిన జగన్ రెడ్డి.. నేడు పీజీ విద్యార్థులకు ప్రభుత్వం నుండి రావాల్సిన సదుపాయాలన్నింటినీ నిలిపివేస్తూ ఏకంగా ఉత్తర్వులు తీసుకురావడం అత్యంత దుర్మార్గం. ప్రచార ఆర్భాటం తప్ప.. విద్యార్థులకు న్యాయం చేద్దామనే ఆలోచన ఏ కోశానా లేదని జీవో నెం.77 జారీతో స్పష్టమైంది. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ వర్గాలకు, పేద విద్యార్థులకు ఉన్నత విద్యను దూరం చేసేలా జీవో తెచ్చారు. టీడీపీ హాయంలో అమలు చేసిన పథకాలకు పేర్లు మార్చి ఏదో ఉద్ధరించేస్తున్నట్లు హడావుడి చేస్తూ.. విద్యార్థుల హక్కు అయినటువంటి స్కాలర్ షిప్, రీయింబర్స్ మెంట్ నిలిపివేస్తారా.? ఇదేనా విద్యార్థుల భవిష్యత్తుపై ప్రభుత్వానికి ఉన్న చిత్తశుద్ధి.? తమ హక్కుల కోసం పోరాడిన విద్యార్థులపై ప్రభుత్వం లాఠీలు ఝుళిపించడం, ప్రశ్నించిన వారిని కేసులతో వేధించడం హేయమని అన్నారు. స్కాలర్ షిప్, రీయింబర్స్ మెంట్ ను నమ్ముకుని చదువుకుంటున్న పేద విద్యార్థుల పాలిట జీవో నెం.77 ఉరితాడు లాంటిది. అలాంటి జీవో ఇవ్వడమే పెద్ద మోసం. వెంటనే జీవో 77ను ఉపసంహరించుకోవాలి. విద్యార్థులపై నమోదు చేసిన అక్రమ కేసుల్ని ఎత్తేయాలని చంద్రబాబు డిమాండ్ చేసారు

# రాజకీయాల్లో దూసుకెళ్తున్న యువకెరటం నారా లోకేష్ బాబు



**నరసరావుపేట. ప్రజాపాలన :** తెలుగు రాష్ట్రాల్లో ఉన్నత రాజకీయ విలువలతో నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ... ప్రజా, రైతాంగ సమస్యల పరిష్కారమే ధ్యేయంగా ఎవరికి ఏ కష్టమొచ్చినా నేను ముందు ఉంటానని భరోసా కల్పిస్తూ దూసుకెళ్తున్న యువకెరటం నారా లోకేష్ బాబు అని నరసరావుపేట నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్- ఛార్జ్ డా.చదలవాడ అరవింద బాబు కొనియాడారు. తేదేపా జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ బాబు 38వ జన్మదినాన్ని పురస్కరించుకొని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో నరసరావు పేట నియోజక వర్గ ఇన్-ఛార్జ్ డా.చదలవాడ మరియు నియోజక వర్గ నాయకులతో కలిసి శనివారం కేక్ కట్ చేసి నారా లోకేష్ 38 వ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. అనంతరం డా. చదలవాడ మాట్లాడుతూ తేదేపా జాతీయ ప్రధాన కార్యదర్శిగా,తెదేపా కార్యకర్తల సంక్షేమనిధి సమన్వయ కర్తగా, పంచాయతీరాజ్ ఐటీ శాఖ మంత్రి గా తనదైన శైలిలో తన బాధ్యతలకు వన్నె తేవడమే కాక వ్యూహకర్తగా తన సత్తాచాటి గొప్ప నేతగా రాణించారని అని ఆయన వివరించారు. తండ్రి నారా చంద్ర బాబు నాయుడుకు తగ్గ తనయుడిగా తాత డాక్టర్ నందమూరి తారకరామారావు కు ముద్దుల మనవడిగా వారి పేరు ప్రతిష్టలకు భంగం కలగకుండా రాణించిన యువనేత నారా లోకేష్ అని ఆయన పేర్కొన్నారు.

**పేద విద్యార్థి దత్తత:**

నారా లోకేష్ పుట్టిన రోజు సందర్భంగా నరసరావుపేట మండలం పాలపాడు గ్రామానికి చెందిన పేద విద్యార్థి పత్తి పుష్పరాణిని దత్తత తీసుకున్న డా. చదలవాడ. ఆమె ఎంబిబిఎస్ డాక్టర్ చదువు కావాల్సిన ఖర్చంతా నేను భరిస్తాను అని తాను నా సొంత కూతురిలా చూసుకుంటానని డా. చదలవాడ అరవింద బాబు అన్నారు. పుష్ప రాణి మాట్లాడుతూ:-నాకు ఈరోజు చాలా ఆనందంగా ఉంది. మాది పాలపాడు గ్రామం,మేము చాలా పేద కుటుంబం.నేను ఎంబిబిఎస్ చదవాలి అనుకున్నాను,కానీ మాది పేద కుటుంబం అవటం వలన మా తల్లిదండ్రులకు ఆ స్తోమత లేదు. ఈ విషయాన్ని మేము పాలపాడు గ్రామ నాయకులు పులిమి రామిరెడ్డి గారికి తెలియజేశాము. ఆయన వెంటనే నరసరావుపేట నియోజకవర్గ టీడీపీ ఇన్చార్జ్ డా.చదలవాడ అరవింద బాబు కి తెలియజేశారు. విషయం తెలుసుకుని డాక్టర్ అరవింద బాబు నన్ను దత్తత తీసుకోవడం చాలా ఆనందంగా ఉంది. నేను కూడా

### ఘనంగా లోకేష్ పుట్టినరోజు వేడుకలు

డాక్టర్ అయ్యి అరవింద బాబు లాగానే పేద విద్యార్థులను ఆదుకొని చదివిస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి వేల్పుల సింహాద్రి యాదవ్, పట్టణ పార్టీ అధ్యక్షులు కడియాల రమేష్ బాబు, మండల పార్టీ అధ్యక్షులు బండారుపల్లి విశ్వేశ్వరరావు, పట్టణ ప్రధాన కార్యదర్శి గూడూరు శేఖర్, మండల ప్రధాన కార్యదర్శి అమర్నాథ్, మండల తెలుగు యువత అధ్యక్షులు కాసీం,వల్లెపు నాగేశ్వరరావు,కొల్లి వెంకటేశ్వర్లు, ఇమ్మడిశెట్టి కాశయ్య,వాసిరెడ్డి రవి, రావెల లక్ష్మీనారాయణ,మన్నన్ షరీఫ్, మక్కెన ఆంజనేయులు, అల్లంశెట్టి మోహన్రావు,పల్లెల



రొంపిచర్ల మండల పార్టీ అధ్యక్షులు వెన్న బాలకోటి రెడ్డి, లీగల్ సెల్ అధ్యక్షులు చెన్నుపాటి నాగేశ్వరరావు, మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ మెట్టు వెంకటేశ్వర్ రెడ్డి,లింగ వెంకటేశ్వర్లు, పులిమి రామిరెడ్డి, గోవిందరెడ్డి, చల్లా సుబ్బారావు, మారుతి, యాడ్స్ వలి, బడే బాబు, పోత్తూరు శీను, నాగూర్, కంద్రతి సాంబయ్య నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

# గాంధీ, అంబేద్కర్ సిద్దాంతాలను ఖూనీ చేస్తున్న జగన్ రెడ్డి



- హైకోర్టు డివిజన్ బెంచ్ ఆదేశాలను ధిక్కరించడం కోర్టు ధిక్కరణే..
- స్వేచ్ఛగా, నిష్పాక్షికంగా ఎన్నికలు జరిగితే ఓటమి తప్పదనేదే జగన్ రెడ్డి భయం..
- జగన్ రెడ్డి రాజ్యాంగ వ్యతిరేక, ప్రజాస్వామ్య వ్యతిరేక చర్యలపై ప్రజలు మేల్కొనాలి
- వైసిపి ఫాసిస్ట్ పాలనకు బుద్ధి చెప్పాలి
- యనమల రామకృష్ణుడు

**అమరావతి జనవరి 23 (ప్రజాపాలన) :** గ్రామ స్వరాజ్యం గాంధీగారి సిద్దాంతం.. రాజ్యాంగ పరిరక్షణ, ప్రజాస్వామ్యం, పరిపాలనలో బలహీనవర్గాలకు భాగస్వామ్యం అంబేద్కర్ సిద్దాంతం. గాంధీ, అంబేద్కర్ సిద్దాంతాలను జగన్ రెడ్డి ఖూనీ చేస్తున్నాడని శాసనమండలిలో ప్రతిపక్ష నేత యనమల రామకృష్ణుడు విమర్శించారు. ఈ మేరకు శనివారం ఒక ప్రకటన విడుదలచేసారు. . తన ఫాక్షన్ సిద్దాంతాన్ని ప్రజలపై రుద్దాలని చూస్తున్నాడు. రాజ్యాంగాన్ని ఖూనీ చేస్తున్నాడు, ప్రజాస్వామ్యాన్ని చెరపడుతున్నాడు. ముఖ్యమంత్రి పదవికే మాయనిమచ్చగా మారాడు. రాజ్యాంగ వ్యవస్థలపై స్వయం విధ్వంసానికి పాల్పడ్డాడని అయన అన్నారు.

హైకోర్టు డివిజన్ బెంచ్ ఆదేశాలను ధిక్కరించడం కోర్టు ధిక్కరణే..కంటెంప్ట్ ఆఫ్ కోర్ట్ కిందకు వస్తుంది. రాష్ట్ర ఎన్నికల సంఘం అధికారాలకు అడ్డుపడుతూ కానిస్టిట్యూషన్ బ్రేక్ డౌన్ కు పాల్పడ్డాడు. ఆర్టికల్ 356 అమలుకు తానే దోహదం చేస్తున్నాడని అన్నారు.

కేంద్ర ఎన్నికల సంఘానికి ఎటువంటి అధికారాలు ఉంటాయో రాష్ట్ర ఎన్నికల సంఘానికి అవే అధికారం ఉంటుందని గతంలో శేషన్ హయాంలో సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు తెలిసి కూడా రాష్ట్ర ప్రభుత్వ అధికారులు ఎస్ ఈసి ఆదేశాలను బేఖాతరు చేయడం కోర్టు ధిక్కరణే కాకుండా కోడ్ ఆఫ్ కాండక్ట్ ను ఉల్లంఘనే. 74,75 రాజ్యాంగ సవరణలను నిర్లక్ష్యం చేస్తూ రాజ్యాంగ ధిక్కారానికి జగన్ రెడ్డి పాల్పడ్డారు. అటు స్థానిక ఎన్నికలు, ఇటు వ్యాక్సిన్ రెండూ సైమల్టేనియస్ గా చేయాలని కేంద్రం వేసిన అఫిడవిట్ ప్రకారమే ఎస్ ఈసి పంచాయితీ ఎన్నికల నోటిఫికేషన్ ప్రకటించారు. ఎస్ ఈసి ఆదేశాలను పాటించడం అధికార యంత్రాంగం బాధ్యత. రాజ్యాంగంలో ఆర్టికల్ 243కె(3) ప్రకారం ఎస్ ఈసికి కావాల్సిన ఉద్యోగులను ఎన్నికల విధుల్లో హాజరయ్యేలా చూడాల్సిన బాధ్యత రాష్ట్ర గవర్నర్ పై ఉంది. కాబట్టి గవర్నర్ తక్షణమే జోక్యం చేసుకుని పంచాయితీ ఎన్నికలు సజావుగా జరిగేలా చూడాలని అయన అన్నారు.

ఇది జగన్ ప్రభుత్వం కాదు, ప్రజా ప్రభుత్వం..ప్రజలు ఎన్నుకున్న ప్రభుత్వమే తప్ప వైసిపి నాయకులు ఎన్నుకున్న ప్రభుత్వం కాదు. ఎన్నికలు ఇప్పుడు జరిగితే తన హింసావిధ్వంసాలకు అడ్డుకట్ట పడుతుందని, స్వేచ్ఛగా నిష్పాక్షికంగా ఎన్నికలు జరిగితే ఓటమి తప్పదనేదే జగన్ రెడ్డి భయం. నిష్పాక్షిక ఎన్నికలు జరిగితే జగన్ పాలనపై అదొక రిఫరెండం. ప్రజాతీర్పు తనకు వ్యతిరేకంగా వస్తే తన ఆటలు సాగవనేది జగన్ రెడ్డి భయం. అందుకే ఏదోవిధంగా కిందామీదా పడి ఎన్నికలు వాయిదా వేయించాలని పన్నాగాలు వేస్తున్నాడు. గ్రామ పంచాయితీల్లో తన అనుచరులను గ్రామ వాలంటీర్లుగా నియమించి వాళ్లతోనే పరిపాలించాలనేదే జగన్ పన్నాగం. గాంధీ, అంబేద్కర్ సిద్ధాంతాలకు జగన్ రెడ్డి వ్యతిరేకం. గ్రామాల్లో బిసి,ఎస్సీ ఎస్టీ ముస్లిం మైనారిటి నాయకత్వం ఎదగకుండా చేయడమే జగన్ కుతంత్రం. జగన్ రెడ్డి రాజ్యాంగ వ్యతిరేక, ప్రజాస్వామ్య వ్యతిరేక చర్యలపై ప్రజలు మేల్కొనాలి. వైసిపి ఫాసిస్ట్ పాలనకు బుద్ధి చెప్పాలని అయన అన్నారు.

## చిన్నారులకు పూర్వ ప్రాథమిక విద్యతో పరిపక్వత ఏర్పడుతుందని ఐసీడీఎస్



**బెల్లంకొండ, ప్రజా పాలన :** బెల్లంకొండ సూపర్వైజర్ మాస్టర్ ట్రైనర్ ఎస్. నాగమణి అన్నారు. మండలంలోని నాగిరెడ్డి పాలెం గ్రామంలో అంగన వాడి సెంటర్ నందు అంగన్వాడీలకు అయిదవ రోజు ప్రీ ప్రైమరీ స్కూల్ పై శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ నాగమణి మాట్లాడుతూ పూర్వ ప్రాథమిక విద్య తోనే చిన్నారులకు ఒత్తిడి లేకుండా విద్య నేర్చుకుంటారని తెలిపారు. వారికి స్వేచ్ఛ భావనతో కూడిన ఆట పాటలు , దృశ్య రూపంలో ఉన్నప్పుడే ఆనందంగా విద్య నేర్చుకుం టారని తెలిపారు. ఇంగ్లీష్ బోధనపై ఆమె శ్రద్ధ వహించాలని మూడు సంవత్సరాలు దాటిన పిల్లలకు నర్సరీ ధీటుగా రిమోట్ ల్యాండింగ్ నేర్పించడం జరుగుతుందని తెలిపారు. మాచయపాలెం సూపర్వైజర్ మాస్టర్ ట్రైనర్ పి రత్నకుమారి మాట్లాడుతూ శుక్రవారంతో ఐదురోజుల రోజుల శిక్షణా కార్యక్రమం పూర్తయిందని తెలుపుతూ నూతన సిలబస్ కి ఆధారంగా విద్యార్థులకు బోధన విధానాన్ని అందించాలని అంగన్వాడి టీచర్లకు వివరించారు. ఈ ఐదు రోజుల శిక్షణ కార్యక్రమం రాజుపాలెం ప్రాజెక్ట్ సిడిపిఓ సులోచన పర్యవేక్షణలో జరిగిందని తెలిపారు. ఈ శిక్షణా కార్యక్రమంలో గ్రామ మహిళ పోలీసులు పాల్గొనడం జరిగింది అని తెలిపారు. అంగన్వాడీ పరిధిలోని మహిళా పోలీసులు ఎప్పటికప్పుడు కేంద్రాలను నిర్వహణను పరిశీలించి ఉండాలని ఈ శిక్షణా కార్యక్రమంలో వారికి తెలియజేశారు.

## బాపట్లలో ఘనంగా నారా లోకేష్ జన్మదిన వేడుకలు




**బాపట్ల, ప్రజాపాలన :** బాపట్ల పట్టణం లోని వేగేశన ఫౌండేషన్ కార్యాలయం లో తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి,నారా లోకేష్ జన్మదినాన్ని పునస్కరించుకుని బాపట్ల నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ వేగేశన నరేంద్ర వర్మ పార్టీ నాయకులు మరియు కార్యకర్తల ఆధ్వర్యం లో కేక్ కట్టింగ్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యరకమం లో పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి తాతా జయప్రకాష్ నారాయ , రాష్ట్ర కార్యదర్శి సలగల రాజశేఖర్ బాబు, రాష్ట్ర తెలుగుదేశం పార్టీ పరిశీలకులు పమిడి భాస్కర రావు,పార్లమెంట్ మహిళా ప్రధాన కార్యదర్శి పల్లం సరోజిని, పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి కుర్రా ధనేంద్ర కుమార్, నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ గౌరవ అధ్యక్షులు తోట నారాయణ,మాజీ జడ్పీటీసీ గుంపుల కన్నయ్య,మాజీ ఎంపీపీ మానం విజేత,బాపట్ల మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు ముక్కామల సాంబశివరావు,పట్టణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు వడ్లమూడి వెంకటేశ్వరరావు,కర్లపాలెం మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు ఏపూరి భూపతిరావు,పిట్టలవానిపాలెం మండల పార్టీ అధ్యక్షులు కనుమూరి సాంబ మూర్తి రాజు, పంగులూరి బుజ్జి, తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ నాయకులు, మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

## భారత రాజ్యాంగ సంగ్రామ చరిత్రలో మరో కొత్త కోణం

### బిజెపి జిల్లా అధ్యక్షుడు కర్ణ అమర సైదారావు





**నరసరావుపేట, ప్రజాపాలన :** భారత రాజ్యాంగ సంగ్రామ చరిత్ర లో మరో కొత్త కోణాన్ని ఆవిష్కరించారని నరసరావుపేట పార్లమెంట్ జిల్లా అధ్యక్షుడు కర్ణ అమర సైదారావు అన్నారు. భారతావని పరాక్రమ పతాక నేతాజీ సుభాష్ చంద్రబోస్ 125 వ జయంతి సందర్భంగా భారతీయ జనతా పార్టీ నరసరావుపేట పార్లమెంట్ జిల్లా కార్యాలయంలో నేతాజీ సుభాష్ చంద్రబోస్ కి జిల్లా అధ్యక్షులు కర్ణ అమర సైదారావు ఘనంగా నివాళులు అర్పించటం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు సైదారావు మాట్లాడుతూ భారతదేశ స్వేచ్ఛ కోసం మహాత్మాగాంధీ సాగించిన పోరాటం కోట్లాది భారతీయుల్లో స్ఫూర్తిని నింపి ,లక్షల మందిని స్వరాజ్య ఉద్యమం వైపు ఆకర్షించడం మనందరికీ తెలిసిందే.నేతాజీ సుభాష్ చంద్రబోస్ ఓ భారత జాతీయ సైన్యాన్ని ఏర్పాటు చేసి పరాక్రమంతో పోరాడి, బ్రిటీష్ వలసవాదులను తరిమికొట్టాలని సంకల్పించిన సంఘటన భారత స్వరాజ్య సంగ్రామ చరిత్రలో మరో కొత్త కోణాన్ని ఆవిష్కరించింది. మహాత్ముడి అహింసా మార్గం బ్రిటీష్ వారిని భయపడేలా చేయగా నేతాజీ సుభాష్ చంద్రబోస్ పరాక్రమ మార్గం బ్రిటీష్ పాలకుల గుండెల్లో వణుకు పుట్టించింది. నేతాజీ నిరూపమాన పరాక్రమం , ధైర్యసహాసాలు ,త్యాగ నిరతి, దేశభక్తి సేవలను మన తో పాటు ముందు తరాలకు తెలియ జేసే విధంగా అందరూ కృషి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి చెరుకూరి ప్రసాద్ ,కిసాన్ మోర్చా జిల్లా మాజీ అధ్యక్షులు వేగేశన అంజి రాజు, భారతీయ జనతా పార్టీ సీనియర్ నాయకులు కామినేని హనుమంతరావు ,శెకుల చంద్రశేఖర్ ,చల్లా కోటేశ్వరరావు , మాజీ పట్టణ కార్యదర్శి రమేష్ , తిరుమలశెట్టి నాగేశ్వరరావు ,జిలని పాల్గొన్నారు.

# అయోధ్యలో రామమందిరం నిర్మాణం కోసం విరాళాల సేకరణ



**కంచికచర్ల, జనవరి 23 (ప్రజాపాలన) :** మండలం పరిధిలోని కొత్తపేట గ్రామంలో అయోధ్యలోని రామ మం దిర నిర్మాణం కోసం రామ భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని, ఇంటింటికి తిరిగి 77,570 రూపాయలు విరాళా లను సేకరించడం జరిగింది. ఈ సందర్భంగా కృష్ణా జిల్లా అర్చక అధికార ప్రతినిధి ఏకాంబరేశ్వర శర్మ, అ బ్బూరి వెంకట నాగమల్లేశ్వరరావు, మాట్లాడుతూ అ యోధ్య రామమందిర నిర్మాణం కోసం ఈ 16 రోజు లు చేసినటువంటి మహాయజ్ఞంలో, భక్తుల సహాయ సహకారాల కోసం కొత్తపేట గ్రామంలో ఈ మహత్తర కార్యక్రమం చేపట్టడం జరిగిందని, స్వామివారి జన్మ భూమి, అయోధ్య లో రామమందిరం నిర్మాణం కోసం చేసినటువంటి కృషిలో ఎందరో మహానుభావులు బలిదానం పొంది, దేశ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ చేతుల మీదగా శంకుస్థాపన జరగటం చాలా సంతోషించదగ్గ విషయమని, అయోధ్యలో రామమందిరం నిర్మాణం కోసం కొత్తపేట గ్రామంలో గడప గడపకు వెళ్లి వారి శక్తి కొలది చందాలు వసూలు చేసి రామ మందిరం నిర్మాణం లో భాగస్వాములను చేయడం జరుగుతుందని, భక్తులు తమ శక్తి కొలది చందాలు ఇచ్చి స్వామివారి ఆలయ నిర్మాణంలో భాగస్వాములు కా వాలని పిలుపునిచ్చారు. అదేవిధంగా శనివారం కొత్త పేట గ్రామంలో భక్తుల ద్వారా విరాళం సేకరించి, ఆ నిధిని రామ మందిరం నిర్మాణం కోసం పంపించడం జరుగుతుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కృష్ణా జిల్లా అర్చక అధికార ప్రతినిధి ఏకాంబరేశ్వర శర్మ, అబ్బూరి వెంకట నాగమలేశ్వ రావు నెమలిపురి గాంధీ, చింత వాసు, ఆర్ యస్ యస్ ప్రచారకులు వాచస్పతి, ఆర్ ఎస్ ఎస్ కార్యదర్శి కర్ల రాంబాబు, వీర్ల జమలయ్య, నెమలపూరి వెంకటేశ్వరరావు,పి. నాగబాబు, వెంకట్రావు,గుదే కాత్యాయని దేవి, పొదిలసాయి, పత్తిపాటి కృష్ణమూర్తి, పత్తిపాటి కృష్ణారావు, పత్తి పాటి నరశింహరరావు,మాల్లది శ్రీనివాస మూర్తి, మరి యు గ్రామస్తుల తో పాటు భక్తులు పెద్ద సంఖ్యలో పా ల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయడంజరిగింది.

## హెల్మెట్‌తోనే ప్రాణ రక్షణ





**పొన్నూరు, ప్రజాపాలన :** వాహనాలు నడిపేటప్పుడు హెల్మెట్ లు తప్పనిసరిగా ధరించాలని బాపట్ల డి.ఎస్.పి ఏ.శ్రీనివాసరావు అన్నారు. 32వ జాతీయ భద్రతా మాసోత్సవాలు సందర్భంగా శనివారం పొన్నూరు లో జరిగిన హెల్మెట్ ర్యాలీ ని ప్రారంభించారు. అనంతరం పట్టణ కేంద్రం వద్ద ఏర్పాటు చేసిన సభలో ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ప్రాణ రక్షణ కోసం ప్రభుత్వం హెల్మెట్ తప్పనిసరి చేసిందన్నారు. బాపట్ల వాహన తనిఖీ శాఖ అధికారి బి.సత్య నారాయణ ప్రసాద్ నాయకత్వం లో జరిగిన ఈ కార్యక్రమంలో పొన్నూరు అర్బన్ సిఐ శరత్ బాబు, ఎస్.ఐ. హసిం,రూరల్ ఎస్.ఐ. జయరాజు, పవన్ సాయి టి.వి.ఎస్ షోరూమ్ యజమాని సురేష్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పొన్నూరు ఎలక్ట్రానిక్ మీడియా నూతన కార్యవర్గం ఎంపిక

**పొన్నూరు, ప్రజాపాలన :** పొన్నూరు ఎలక్ట్రానిక్ మీడియా వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులుగా షేక్ బషీర్ బాబు, పి చలపతిరావు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. 2021 -22 సంవత్సరమునకు గాను పొన్నూరు ఎలక్ట్రానిక్ మీడియా నూతన కార్యవర్గ ఎన్నిక శనివారం జరిగింది. ఏకగ్రీవంగా జరిగిన ఈ ఎన్నికలో అధ్యక్షునిగా హెచ్ఎంటీవీ రిపోర్టర్ షేక్ బషీర్ బాబు, ఉపాధ్యక్షునిగా ప్రైమ్ 9 రిపోర్టర్ రాంప్రసాద్, ప్రధాన కార్యదర్శిగా ఎన్ టీవీ రిపోర్టర్ పి.చలపతిరావు, ట్రెజరర్ గా 10 టీవీ రిపోర్టర్ షేక్ సత్తార్, సంయుక్త కార్యదర్శిగా యండి షరీఫ్, గౌరవ సలహాదారుగా సివిఆర్ రిపోర్టర్ మొహమ్మద్ జిలాని, కార్యవర్గ సభ్యులుగా సాక్షి టీవీ రిపోర్టర్ టి సురేంద్రనాథ్, టీవీ9 రిపోర్టర్ డి జి సుబ్బారావు, ఐ న్యూస్ రిపోర్టర్ షేక్ సుభాని, ఈటీవీ భారత్ రిపోర్టర్ ఎస్ నాగరాజు, 6 టీవీ రిపోర్టర్ పిఎల్ శ్రీనివాస్ రావు, మహా టీవీ రిపోర్టర్ డి. రవి కిరణ్ లు ఎన్నికయ్యారు. ఎన్నికైన నూతన కమిటీని పొన్నూరు శాసనసభ్యులు కిలారి వెంకట రోశయ్య, వివిధ రాజకీయ పార్టీల నాయకులు, వివిధ శాఖల అధికారులు, పట్టణానికి చెందిన పలువురు ప్రముఖులు అభినందించారు.

## నిడుబ్రోలు వివర్స్ కో ఆపరేటివ్ సొసైటీ చైర్మన్‌గా ప్రగడ బాలాజీ



**పొన్నూరు, ప్రజాపాలన :** నిడుబ్రోలు వీవర్స్ కో-ఆపరేటివ్ ప్రొడక్షన్ అండ్ సేల్ సొసైటీ లిమిటెడ్ సంఘము నకు ప్రగడ వీరభద్ర బాలాజీ ని సొసైటీ చైర్మన్ గా నియమించారు.

ఈ సందర్భంగా శనివారం సొసైటీ ఆవరణలో జరిగిన కార్యక్రమంలో నూతన చైర్మన్ గా ఎన్నికైన ప్రగడ బాలాజీ ని పలువురు నాయకులు అభిమానులు ఘనంగా అభినందించారు. నూతన చైర్మన్ ప్రగడ మాట్లాడుతూ మన ప్రియ తమ నాయకులు శాసనసభ్యులు కిలారి వెంకట రోశయ్య ఆశీస్సులతో ప్రతిపాదించిన తమ నియామకాన్ని వమ్ము చేయ కుండా ఆయన నాయకత్వంలో సొసైటీ అభివృద్ధికి కృషి చేస్తానని, చేనేత కార్మికుల అవసరాలకు తగిన పని కల్పిస్తానని, సొసైటీకి పూర్వవైభవం తేవటానికి తన వంతు కృషి చేస్తా నని హామీ ఇచ్చారు. తనను సన్మానించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలియజేస్తూ ముఖ్యం గా ఎమ్మెల్యే కిలారి రోశయ్య గారికి తమ హృదయ పూర్వక అభినం దనలు తెలియజేశారు.

ఈ సన్మాన కార్యక్రమంలో వైయస్ఆర్ సీపీ నాయకులు, కార్యకర్తలు అభిమా నులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## కరోనా వ్యాక్సినేషన్ సెంటర్ పరిశీలన



**నందిగామ, జనవరి 23 ప్రజాపాలన:** పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో ఏర్పాటుచేసిన కరోనా వాక్సినేషన్ సెంటర్ ను శాసనసభ్యులు డా”మొండితోక జగన్ మోహన్‌రావు పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కరోనాపై అలుపెరగని పోరాటం చేసిన ఫ్రంట్ లైన్ వారియర్స్ కు ముందుగా వ్యాక్సినేషన్ ఇవ్వడం సంతోషకరమని ,అదే విధంగా జిల్లాలో పలు కేంద్రాలలో కరోనా వ్యాక్సినేషన్ చేపట్టినట్లు తెలిపారు అనంతరం వైద్య ఆరోగ్య సిబ్బంది ,ఏఎన్ఎంలు ,ఆశా వర్కర్ల తో మాట్లాడారు ,వ్యాక్సినేషన్ లో ప్రభు త్వం సూచించిన అన్ని జాగ్రత్తలు పాటించాలని ఆదే శించారు ,ప్రజల ఆరోగ్య పరిరక్షణ కోసం ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా కోవిడ్ టీకా పంపిణీ చేస్తుందని ,కో విడ్ టీకాపై కొంతమంది కావాలని దుష్ప్రచారం చేస్తు న్నారని ,అవన్నీ అపోహలు మాత్రమే అని ,వాటిని పట్టించుకోవద్దని, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అన్ని పరీ క్షలు చేశాకే వ్యాక్సిన్ టీకాను పంపిణీ చేస్తుందని తెలి పారు.

## సీసీ రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే మొండితోక జగన్ మోహన్ రావు



**నందిగామ, జనవరి23 ప్రజాపాలన :** పట్టణంలోని 8 వ వార్డులో 14వ ఆర్థిక సంఘం నిధులు రూ.4.20 లక్ష ల అంచనా విలువతో నూతనంగా నిర్మించనున్న సిసి రోడ్డు నిర్మాణ పనులకు శనివారం ఆయన అధికా రుల తో కలిసి శంకుస్థాపన చేశారుఈ సందర్భంగా ఎ మ్మెల్యే మాట్లాడుతూ రానున్న రోజుల్లో నందిగామ ప ట్టణ అభివృద్ధికి మరిన్ని నిధులు కేటాయించి అభివృ ద్ధి పనులకు శ్రీకారం చుట్టనున్నట్లు తెలిపారు ,అదే విధంగా నందిగామ పట్టణ అభివృద్ధికి ప్రత్యేక ప్రణా ళిక రూపొందిస్తున్నామన్నారు.గత పాలకుల నిర్లక్ష్యం కారణంగా పట్టణం అభివృద్ధికి నోచుకోలేదని ,నేడు ముఖ్యమంత్రి వైయస్.జగన్మోహన్ రెడ్డి సహకారంతో నందిగామ నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేస్తున్నట్లు తెలిపారు ,అభివృద్ధి -సంక్షేమం రెండు కళ్లుగా ప్రభు త్వం పని చేస్తుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ అధికారులు ,వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఏపీలో ఎన్నికలపై ఉద్యోగ సంఘాల స్పందన

**అమరావతి, జనవరి 23 (ప్రజాపాలన) :** రాష్ట్ర ఎన్నికల సంఘం విడుదల చేసిన పంచాయతీ ఎన్నికల నోటిఫికేషన్‌పై ఏపీ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం స్పందించింది. సమాఖ్య ఛైర్మన్ వెంకట్రామిరెడ్డి మీడియాతో మాట్లాడుతూ... టీకాలు ఇచ్చే వరకు ఎన్నికల విధుల్లో పాల్గొనబోమని స్పష్టం చేశారు.
“ మా ప్రాణాలు రక్షించుకునే హక్కు మాకు ఉంది. ప్రాణాలను కాపాడుకునే హక్కు రాజ్యాంగం ఇచ్చింది. ప్రాణాపాయం వస్తే ఎదుటి వాణ్ని చంపే హక్కు రాజ్యాంగం ఇచ్చింది. మా హక్కును సుప్రీంకోర్టు కాదనదని భావిస్తున్నాం.ఎన్నికలు పెట్టాలనే పంతంతో ఎస్ఈసీ ఉన్నారు.


మాస్టర్ కీ TV
(అంబేడ్కర్ TV)
జై భీం,
మీరు నాయకుడిగా ఎదగాలని అనుకుంటున్నారా...?
మీరనుకున్న వార్తలు రావాలని కోరుకుంటున్నారా...?
పెట్టుబడి లేకుండా ఆదాయం పొందాలని అనుకుంటున్నారా...?
మీరూ మీ అసెంబ్లీ నియోజకవర్గం లో
టీవీ ఛానల్ ఓనర్ గా కావాలని అనుకుంటున్నారా...?
అయితే రండి, కదలి రండీ
బహుజనాభివృద్దే.. దేశాభివృద్ధి అని నిరూపిద్దాం

1. ఈ దేశంలో ఉన్న ఫోర్త్ ఎస్టేట్ (మీడియా రంగం) బహుజనుల సమస్యల మీద ప్రచారం చేయడం లేదని మీ అందరికీ తెలుసు. దేశంలోనే మొట్ట మొదటిసారిగా విలేఖరులకు సామాజిక కార్యకర్తలకు, అంబేడ్కర్, పూలే సంఘం నాయకులకు, కనీసం 100 మంది తెలిసిన గ్రూపునాయకులకు టీవీ ఛానల్ ప్రతినిధిగా / యజమానిగా అవకాశం ఇవ్వబడును.
2. జీవిత కాలంలో ఆయా అసెంబ్లీ నియోజకవర్గంలో ప్రతినిధిగా / యజమానిగా నియమించబడును.
3. ఆయా ప్రతినిధికి ప్రకటనల ఆదాయం (Advertising Revenue)లో ప్రకటనలపై 40% ఆదాయం ఇవ్వబడును.
4. వార్తలను స్వేచ్ఛాయతంగా ప్రసారం (Telecast) చేసే వీలు కల్పించబడును.

సంప్రదించండి
Tel No: 9849031420 ,9440918143, 94409 18371, 94400 53858, 93473 50692,8008840506, 9440077239, 7798832998, 76600 27678,
Office: Ambedkar TV Channel, 3rd Floor, Dault Plaza, Main Road, Besides Bata Showroom, Lakdi ka pool, Hyderabad - 500004
E- mail : ambedkartvchannel2018@gmail.com www.ambedkartv.org

# ప్రజాపాలన

**సంపాదకీయం**

**ఆదివారం 24 జనవరి 2021**


# మోడీ తగ్గినా.. రైతులు తగ్గడం లేదే

నరేంద్ర మోడీ ప్రభుత్వ హయాంలో నిర్ణయాలకు ఎదురేలేదు అన్న ధోరణికి పెద్ద ఎదురుదెబ్బ తగిలింది. వ్యవసాయ చట్టాలపై రైతులు దాదాపు విజయం సాధించారు. చట్టాలను అడ్డదారుల్లో ఆమోదించుకున్న మొండి కేంద్ర ప్రభుత్వం దిగి రాకతప్పలేదు. ఇది ప్రతిపక్షాలు, న్యాయస్థానాలు సాధించిన విజయం కాదు. ప్రజా విజయం. ఢిల్లీలో రైతులు అకుంఠిత దీక్షతో చేసిన పోరాట ఫలితం. ప్రభుత్వానికి ఎంత మెజార్టీ ఉన్నప్పటికీ ప్రజాందోళనకు తల వంచక తప్పదన్న సత్యం నిరూపితమైన సందర్భం. పూర్తిగా చట్టాలను ఉపసంహరించుకోలేదు కదా అని ఎవరైనా అనవచ్చు. చట్టాలను ఏడాదిన్నరపాటు నిలిపివేస్తామని ప్రతిపాదించడమంటే దాదాపు వెనక్కి వెళ్లిపోయినట్లే. దానికి తోడు ప్రభుత్వం, రైతు సంఘాలతో వేసిన కమిటీ చెప్పిన మేరకు తదుపరి చట్టాలపై నిర్ణయం ఉంటుందనే భరోసా ఇస్తోంది . ఎలాగూ ఏకాభిప్రాయం రాదు. కాబట్టి చట్టాల రద్దుకు ముద్దు పేరుగా నిలిపివేతను చూడవచ్చు. రద్దు అన్న రాజకీయ అపవాదు తనపై పడకుండా పరువు దక్కించుకునే క్రమంలో భాగంగానే ఈ చట్టాల నిలిపివేత అనే మధ్యే మార్గాన్ని కేంద్ర ఎంచుకోవాల్సి వచ్చింది.సుప్రీం కోర్టు ఆదుకుంటుందని కేంద్రం చాలా ఆశలు పెట్టుకుంది. ఆందోళన మొదలైన నాటి నుంచి న్యాయస్థానం ప్రస్తావనను కేంద్రమే తెస్తోంది. చట్టాలను సుప్రీం కోర్టులో సవాల్ చేయాలంటూ రైతులకు సూచించింది. కానీ కోర్టులు చట్టాల రాజ్యాంగ బద్ధతను చూస్తాయే తప్ప ప్రజా ప్రభుత్వానికి ఉద్దేశపూర్వకంగా వ్యతిరేక తీర్పులు ఇవ్వజాలవు. పైపెచ్చు మెజార్టీ ఆమోదంతో పార్లమెంటు చేసిన చట్టాలను అడ్డగోలుగా కొట్టేయడానికి సాహసించవు. తీవ్రమైన రాజ్యాంగ ఉల్లంఘనలు ఉంటే తప్ప. అందుకే సుప్రీం కోర్టు ఎలాగూ చట్టాలపై సానుకూలతను కనబరుస్తుంది కాబట్టి తమకేం కాదనే ధీమాను కేంద్రం తొలుత కనబరిచింది. రాన్రానూ ఆందోళన తీవ్రం కావడంతో తీర్పు కాకపోయినా ఏదో ఒక కమిటీ రూపంలో న్యాయస్థానం బయటపడేస్తుందని ఆశించింది. దానికి రైతు సంఘాలు సానుకూలత కనబరచలేదు. కమిటీలో ప్రాతినిధ్యం వహించే సభ్యుల గత దృక్పథాన్ని ప్రశ్నించారు.. దీంతో న్యాయస్థానమూ నిస్సహాయమైపోయింది. సాధారణంగా మధ్యవర్తి పాత్రకు న్యాయస్థానాలు పూనుకోవు. రాజ్యాంగం ఏమంటుందో, చట్టాల న్యాయాధికారం ఎంతవరకో సమీక్షిస్తాయి. తదనుగుణంగా తీర్పులు చెబుతాయి. అయితే తీవ్రమైన ఆందోళనతో కూడిన అంశం కావడంతో ప్రభుత్వ రెస్క్యూకు సుప్రీం కొంత మేరకు చొరవ చూపింది. అయితే ప్రయత్నాలు ఫలించలేదు. గడ్డకట్టే చలిలో ప్రజాస్వామ్యయుతంగా, శాంతిపూర్వకంగా రైతాంగం ఆందోళన చేస్తోంది. వారిని రెచ్చగొట్టే చర్యలకు రకరకాల శక్తులు పూనుకుంటున్నాయి. ఇందులో రాజకీయాలది కూడా ప్రధానపాత్రే. రిపబ్లిక్ డే సందర్భంగా ట్రాక్టర్ల ర్యాలీ చేస్తామని చేసిన హెచ్చరిక ప్రభుత్వానికి ఆందోళన కలిగిస్తోంది. దేశరాజధానిని చేర్చి ఉన్న హర్యానా, పంజాబ్ లనుంచి రైతులు వేలాదిగా ట్రాక్టర్లపై ముట్టడికి బయలు దేరితే అదుపు చేయడం కష్టం. బలవంతంగా ఉద్యమాన్ని అణచివేయాలని చూస్తే హింసకు దారి తీయవచ్చు. దేశంలోనే కాదు అంతర్జాతీయంగా ప్రభుత్వ ప్రతిష్ఠకు భంగం వాటిల్లుతుంది. దేశవ్యాప్తంగా రైతాంగంలో అలజడికి దారి తీస్తుంది. ప్రమాదం పొంచి ఉంది. దీనిని దృష్టిలో పెట్టుకుని ర్యాలీపై సుప్రీం నిర్ణయం వెలువరించాలంటూ తెలివిగా న్యాయస్తానాన్ని వివాదంలోకి లాగాలని ప్రయత్నించింది ప్రభుత్వం. సుప్రీం కోర్టు తీర్పు మేరకు ర్యాలీని నిషేధించి తమ చేతికి మట్టి అంటకుండా చూసుకోవాలని ప్రయత్నించి భంగపడింది. ర్యాలీకి అనుమతులు, నిషేధాలు తమ పరిధిలోకి రావని పోలీసులే చూసుకోవాలంటూ సుప్రీం తిప్పికొట్టింది. దీంతో మళ్లీ బంతి కేంద్ర ప్రభుత్వం చేతిలోకి వచ్చి పడింది. ఈ చట్టాలను చేసేందుకు వివిధ రాజకీయ పార్టీలపై సామదానభేదోపాయాలను ప్రయోగించి దారికి తెచ్చుకుంది ప్రభుత్వం. బీజేపీ విధానాలతో విభేదించే ప్రాంతీయ పార్టీల నాయకులు సైతం తల ఊపక తప్పలేదు. కేసీఆర్ వంటి వారు తొలుత వ్యతిరేకించినా తర్వాత సైలెంట్ అయిపోయారు. వంత పాడుతున్నారు. ఈ స్థితిలో చట్టాలకు దాదాపు ఎదురులేదని రెండు నెలల క్రితం వరకూ కేంద్ర ప్రభుత్వం భావించింది. ఈ చట్టాల వల్ల వ్యవసాయ రంగంపై కార్పొరేట్ సంస్థల పెత్తనం పెరుగుతుందనే వాదన ఉంది. అదే సమయంలో వ్యవసాయ రంగంలో లాభదాయకత పెరుగుతుంది. రైతులకు గిట్టుబాటు ధర వస్తుందనే భావన సైతం ఉంది. రైతులు కార్పొరేట్ల గుప్పెట్లోకి వెళ్లిపోయి స్వేచ్ఛను కోల్పోతారనేది ఆందోళన కారుల వాదన. ఏదేమైనప్పటికీ ఈ చట్టాలకు రెండు వైపులా పదునుంది. అమలు చేసేటప్పుడు సక్రమంగా అమలు చేస్తే రైతు ప్రయోజనాలు నెరవేరతాయి. లేదంటే కార్పొరేట్ల లాబీయింగ్ కు లొంగిపోతే రైతాంగం దెబ్బతింటుంది. కనీస మద్దతు ధరకు హామీలేని ఈ చట్టాల వల్ల తక్షణ రైతాంగ సమస్యలు పెరుగుతాయని రైతు నేతలు బలంగా చెబుతున్నారు. దీర్ఘ కాలంలో వ్యవసాయానికి మేలు చేకూరుతుంది. అందుకే ఎంత వ్యతిరేకత ఉన్నప్పటికీ వీటిని అమల్లోకి తేవాలని ప్రయత్నించినట్లుగా ప్రభుత్వం పేర్కొంటోంది. మొత్తమ్మీద ఇప్పటికే సుప్రీం కోర్టు తీర్పుతో చట్టాల అమలు నిలిచిపోయింది. రైతులు ఆందోళనను విరమించుకుంటే చట్టాలే ఏడాదిన్నరపాటు రద్దు అయిపోతాయి. అంటే దాదాపు ఈ ప్రభుత్వ హయాంలో ఇక పట్టాలకు ఎక్కడం కష్టమే. ప్రస్తుతం నిర్ణయం రైతు నాయకుల చేతులలోకి వచ్చింది. పూర్తిగా చట్టాల రద్దుకు మొండి పట్టుదల వహిస్తారా? ప్రభుత్వం దిగి వచ్చింది . తక్షణ ఉపశమనం కల్పిస్తోంది కాబట్టి సహిస్తారా? అన్నది తేలాల్సి ఉంది.

# మన తల్లుల గాథలే ఈ దేశ చరిత్రలు



అన్యాయంపై సివంగిలా ఎదిరించిన కారంచేడు అలిసమ్మలు మా అమ్మలు. ఐలవ్వలు, మల్లవ్వలు, అచ్చమ్మలు ఓడి గెచిన జీవితా లను చరిత్ర కెక్కించా.నినినినిశ్రామిక వర్గం తల్లుల, గురించి, మాక్సింగోర్కీ అమ్మల గురించి ఎవ్వరు రాయా? వాళ్ళ బిడ్డలుగా మనవే రాయా. వాళ్లు మంచికి, మానవత్వానికి అన్నం పెట్టారు. వారి త్యాగాల చరిత్ర తలకెత్తుకోవాలి.నినినినిఅటువంటి అమ్మలలో ఒకనొక త్యాగమూర్తి బొగిల్ల అచ్చమ్మ. పాటలు పాడే జయరాజుకు అమ్మ. మానుకోట దగ్గర బయ్యారం ఆ అవ్వ. తెల్సుకోవాల్సిన సందర్భం ఇ. ఏదో ఒక పోరాటం ఎంతో కొంతకాలం కొందరు చెయ్యవచ్చు. కాని సుదీర్ఘ పోరాటం ఎల్లకాలం చేయడం చాల కష్టం. జీవితమంతా చెమట తీయడం బతుకుపెట్టే పరీక్షలకు తట్టుకుని నిలబడడం అతికష్టం. ఆమె నెత్తికి చమురు ఎరగలేదు. ముగ్గుబుట్టలాంటి తల కష్టం తప్ప ఏనాడు సుఖమెరుగని అచ్చవ్వ జనవరి 13న బోగి పండుగ నాడే మరణించిం. ఆ అవ్వకు పిల్లలు లేరు. కాని తన సొంత చెల్లెలయిన చెన్నమ్మ కొడుకు జయరాజును తన కన్న కొడుకుగా పెంచిం. చేపలు పట్టడం, చేపలు అమ్మడం, నాటు పని, కూలి పని చేస్తూ ఇంటిని నడిపిం. ఏటి బలుపాలు తెచ్చి, చెక్కపలక మీద బొగ్గుఆకు పసరు కలిపి తనే ర్దు ఆరిన తర్వాత అక్షరాలు నేర్పిం. మానుకోట దొరల దుర్మార్గాలను విప్పి చెప్పిం. అక్కడి మనుషులకే కాదు, అక్కడి కంకరరాళ్ళు పోరాట ఆయుధాలు, వీరులను కాపాడిన చెట్టు పుట్ట గుట్టలకు కూడా చరిత్ర ఉం. అట్టి చరిత్ర ఉద్యమ పాఠాలు (పాటలు) కూడా నేర్పిం అవ్వ.నినినినిడేగ భయానికి పిల్లలను కోడి తన రెక్కల కింద దాచినట్లు, జయరాజును ఇద్దరు తల్లులు కాపాడుకున్నారు. దోపిడికి వ్యతిరేకంగా ప్రశ్నించే ధైర్యాన్ని ఇచ్చారు. మాటలను మాలకట్టి పాట పాడే వొడుపు నేర్పారు. దొరోడి సవాల్‌కు జవాబులు నేర్పారు. ఆగడాలు ఆగట్లేదని అడివిలోకి అన్నగా పంపారు. కానీ... ఏరోజు ఏవార్త వినవలసి వస్తుందోనన్న కలత నిద్దుర లేని రాత్రులెన్నో... కంటి మీద కునుకు పట్టిన వెంటనే ఒళ్ళంతా భయం, తామరాకులా... వణుకు, అంతలో ఎవ్వరో ఒకరు వచ్చి జయరాజన్న పాటల పెట్టెను తెచ్చి చాటుగా వినిపించేసరికి కాసింత సంబరం, బతికే ఉన్నాడనే భరోసా... ఏడన్నా నాబిడ్డ కనిపిస్తాడని! తునికాకు ఏరడానికి అడవికి వెళ్లే. కొడుకు కనపడలేదు. కాని అడవంతా తిరిగిన అవస్థలే... గుర్తుకొస్తున్నాయి. ఊళ్ళల్లో రాత్రిపూట వేసిన పోస్టర్లు చూసి అవ్వ లారీలల్ల తన కూలీ ముఠాలతో కల్సి చేతిలో ఎర్రజెండ, సంకన స్దమూట పట్టుకొని ఆశగా సభ దగ్గరికి వచ్చే. కొడుకుల పాటలు, ఆటలు చూసి కన్నీళ్ళను తుడుచుకొంటూ భయంతోనే నిత్యం బతికిం అవ్వ. కోడుకా పైలం అంటూ జగర్తా రా అంటూ బువ్వ తిన్నవా అంటూ ముద్ద తినిపించి బువ్వ ముద్దనే మరచిన అచ్చవ్వ. కష్టజీవుల రాజ్యం కోసం కూలీ పోరాటాలు జీతగాల్ల పోరాటాలు, తునికాకు పోరాటాల్లో పాల్గొం. జయరాజును అరెస్టు చేసి సంకేళ్లు వేసి వీధుల్లో తిప్పినా సంకల్పం వదలలేదు కదమ్మా! ఇనుప కడ్డిల నడుమ లాఠీలతో చితకబాదినా ఇంచుకూడా ఎర్రజెండను దించలేదు కదమ్మా! శిఖరమంత ఎత్తు నీ త్యాగం సంద్రమంత లోతు నీ ఆదర్శం పట్టుచీర ఎరుగదు పరుపులంటే తెలవవు, తాకట్టులో పుస్తెలు, చిరిగిన బట్టలు, చెరిన బతుకులు అతుకుల బొంతలు మా కాపురాలు.నినినినిఇదే మా అమ్మలు వేసిన పునాది రాళ్లు. కొందరికి ఏడుతరాల ఆస్తుస్తే.. మమ్ముు ఏలు పట్టుకుని ఉద్యమకారులుగా తీర్చిద్దిన ఘనత అవ్వ. ఆ పునాదుల నుంచి వచ్చినవే జయరాజు ఉద్యమ పాటలు, ప్రకృతి గీతాలు. మా ఉద్యమాల కన్నతల్లులు, వాళ్ల జ్ఞాపకాలు ఒక విప్లవం తెలంగాణ పాట సంప్రదాయం బిడ్డల కండగా అన్యాయంపై సివంగిలా ఎదిరించిన కారంచేడు అలిసమ్మలు మా అమ్మలు. ఐలవ్వలు, మల్లవ్వలు, అచ్చమ్మలు ఓడి గెచిన జీవితా లను చరిత్ర కెక్కించా. బతుకు పోరాటంలో గాకి పోవ్సాన అచ్చవ్వలు పోరాడి గెచిన తీరు పాఠం కావా. వాళ్లు వందలాది పోరాటాల్లో గెచి నిచారు. ఆ తల్లుల జ్ఞాపకాలు మనల్ని వెంటాడా. కష్టాలువాళ్లని వెంటాడినప్పుడు చిరునవ్వుతో ఎదిరించి నిచిన తీరు గుర్తుంచుకోవా. ఉద్యమ వీరులగన్న వీరమాతల గర్భసంచికి దండాలు పెట్టా. ఉద్యమ పురుటి గడ్డకు అంటిన రక్తం మరకల వెలుగులు రేపటి చరిత్రకు కాగడాలు కావా. పోరాడి గెచిన మన తల్లుల చరిత్ర చవి దోపిడి వర్గాలు బిత్తరపోవా. ప్రతి పోరాట వీరుని త్ల చరిత్ర సామూహికంగా మళ్లీ మళ్లీ మనం పాడుకోవా. మన చరిత్ర కన్నా! మనని కన్న తల్లుల చరిత్ర వాళ్ళ బిడ్డలుగా మనమే రాయా. వేలా అమ్మల చరిత్రగాథలు ఉద్యమాల గనిలోంచి మారుమోగా. మన తల్లుల చరిత్రలే.. ఈ దేశ చరిత్రలుగా వెలుగొందా.

**భూపతి వెంకటేశ్వర్లు**

**(మానుకోటలో అచ్చవ్వ సంస్మరణ సభ సందర్భముగా)**

# సంప్రదాయవాదుల 'శాస్త్రా'లేవీ విజ్ఞాన శాస్త్రాలు కావు

జ్ఞానం అనేది దిగువ స్థాయి నుంచి పై స్థాయికి నిరంతరం మార్పు చెందుతూ పురోగమించే ప్రక్రియ. నిన్నటి కంటే నేడు మరింత కొత్త జ్ఞానం సమకూరుతూ వుంటుంది. మనకు తెలిసినదే సమస్తం అని, అదే సంపూర్ణ విజ్ఞానమని ఎవరూ అనుకోకూడదు. కొత్తదనాన్ని అన్వేషిస్తూ, ఆహ్వానిస్తూ, ఇముడ్చుకుంటూ, ఆ కొత్త పరిజ్ఞానం ఇచ్చే ఫలితాలను పొందుతూ మానవ జాతి పురోగమిస్తుంటుంది. ఇదే శాస్త్రీయ దృక్పథం. మాకు తెలిసిందే సమస్తం అని, అసలు విజ్ఞానం అంతా ఎప్పుడో మన పూర్వీకులు కనిపెట్టేసి నిక్షిప్తం చేసేశారని, వాటిని అక్షరం కూడా మార్చకూడదని వాదించే వారున్నారు. వారే సాంప్రదాయవాదులు, ఛాందసవాదులు. ఇప్పుడు ఆ సాంప్రదాయవాదులే దేశంలో పాలిస్తూ తమ భావాలను ప్రజల మెదళ్లలోకి ఎక్కిస్తున్నారు.

అందువల్ల సంప్రదాయ శాస్త్రాన్ని విశ్వసిస్తూ మూఢనమ్మకాలతో బతకడమా లేక ఆధునిక విజ్ఞాన శాస్త్రాన్ని జీవితంలో ప్రధాన భాగంగా చేసుకోవడమా? అనేది ఎవరికి వారు నిర్ణయించుకోవాల్సిందే. సాంప్రదాయవాదులు మాది ఎప్పటికీ మారని జ్ఞానమని వున్నది వున్నట్టు చెప్పుకోరు. మాదే అసలైన శాస్త్రం అని చెప్పుకుంటారు. తమ పవిత్ర గ్రంథాలే శాస్త్రీయమైనవంటూ ఆయా మతాల బోధకులు, భక్తులు వాదిస్తుంటారు. బైబిల్, ఖురాన్‌లు కూడా శాస్త్ర బద్ధమైనవే అంటుంటారు. ఈ జాబితాలో ఇటీవల వాస్తు, జ్యోతిష్యం వంటి వాటిని కూడా పోటీ పడి చేరుస్తున్నారు. కొందరు సైంటిస్టులే, టెక్నాలజీ నిపుణులే మూఢ నమ్మకాలలో శాస్త్రీయత ఉందని చూపే ప్రయత్నం చేస్తూ...తమ విలువలను పోగొట్టుకుని విమర్శలకు గురవుతుంటారు.

ఒకటి మాత్రం నిజం! 'శాస్త్రీయం' అనే పదం వాడితే-అది గౌరవప్రదంగా మారిపోతుందని అనుకుంటున్నారు. ఇది ఒక రకంగా సైన్సు విజయమే! పురాణ గ్రంథాల విజయం కాదు. 'ఇవే మా పురాణ గ్రంథాలని'-ఏ వైజ్ఞానికుడూ తమ వైజ్ఞానిక గ్రంథాల గూర్చి పొరపాటున కూడా చెప్పుకోలేదు. మత బోధకులే తమ మతగ్రంథాలు శాస్త్రీయమైనవని చెప్పుకుంటున్నారు. అంటే, విలువైనవి ఏవీ? అన్నది అర్థం చేసుకోవాలి. నిస్సందేహంగా వైజ్ఞానిక దృక్పథానిదే విజయం. అది మత గ్రంథాల ముందు సాగిలపడి ఓటమిని ఒప్పుకోలేదు. మత భావన (దైవ భావన) మాత్రమే శాస్త్ర దృక్పథం ముందు ''తమదీ శాస్త్రీయతే''నని-వివరణలు ఇచ్చుకుంటున్నాయి. అంటే ఒకరకంగా అనుకరిస్తున్నాయి. కొందరు శాస్త్రం, శాస్త్రీయత అనే పదాల్ని పనికిరాని వాటికి ఆపాదించి, విరివిగా వాడినందువల్ల అవి వాటి అర్థాల్ని, స్ఫూర్తిని పోగొట్టుకున్నాయి. అందువల్ల సైన్సును మనం తెలుగులో విజ్ఞానశాస్త్రం అని-సైంటిఫిక్ టెంపర్‌మెంట్‌ని వైజ్ఞానిక దృక్పథమని వాడడం మేలు. దానివల్ల, సంప్రదాయవాదులు చెప్పే శాస్త్రానికి ఆధునిక విజ్ఞాన శాస్త్రానికి తేడా తెలుస్తుంది.

అన్ని మతాల వారు తమ తమ మత గ్రంథాల గూర్చి గొప్పగా చెప్పుకుంటారు కదా? అవి జన బాహుళ్యం లోకి పోవడానికి ప్రింటింగ్ మిషన్లే కదా ఉపయోగపడ్డాయి. ముద్రణా యంత్రాలు సైన్సు వల్ల వచ్చినవే! సుప్రభాతాల దగ్గర్నుండి పవళింపు సేవల దాకా పాటలు, పద్యాలు, భజనలు...అలాగే నమాజులు, ప్రేయర్లు అన్ని మతాల ప్రార్థనలు జనానికి వినిపించడానికి మైకులు, లౌడ్ స్పీకర్లే ఉపయోగపడుతున్నాయి. అవన్నీ సైన్సు అందించినవేనని గుర్తుంచుకోవాలి. పుణ్య స్థలాలకు భక్తులు వెళ్ళి రావడానికి టికెట్లన్నీ ఆన్‌లైన్‌లో బుక్ అవుతున్నాయి. అవి విజ్ఞాన శాస్త్ర ఫలితమే కదా! విగ్రహాల తయారీ సైన్సు ఫలితమే. ప్రార్థనా స్థలాల్లో నిర్మించిన భవనాలు సైన్సు ఫలితమే. మనిషి ప్రమేయం లేకుండా, అతను సంపాదిస్తూ వచ్చిన విజ్ఞానం లేకుండా ఏ మతమూ నిలబడలేదు. ప్రచారం కాలేదు. పరిఢవిల్లలేదు. ఒకప్పటి తాళపత్ర గ్రంథమైనా, నేటి ఇ-బుక్ అయినా, మనిషి వివేకం లోంచి క్రమంగా అభివృద్ధి చెందుతూ వచ్చిన విజ్ఞాన శాస్త్రమే - ఉన్న ఫళంగా ఏ అతీంద్రియ శక్తి వల్లనో ఇవన్నీ జరిగాయి....అనడానికి ఆధారాలే లేవు. "మా విశ్వాసాలే మాకు ముఖ్యం. ఏ ఆధారాలు లేకపోయినా వేం విశ్వసిస్తూనే ఉంటాం"- అని ఎవరైనా అంటే అది వారి ఇష్టం. వారి మానసిక స్థితిపై తప్పక అనుమానించాల్సిందే.

సైన్సు ఎప్పుడూ సైన్సు లాగా ఉండిపోలేదు. మానవ జీవితం లోని అన్ని రంగాల మీద అది ప్రభావం చూపుతూ వచ్చింది. సామాజిక, రాజకీయ, సాహిత్య, క్రీడా, కళా రంగాలలో బలమైన ముద్ర వేస్తూ వచ్చింది. జీవితాన్ని వేగవంతమే కాదు, అర్థవంతం చేసింది కూడా! దుర్వినియోగం చేసినప్పుడు దుష్ఫలితాలనిచ్చింది. కాని, మనిషి దాన్ని సరిదిద్దుకునే ప్రయత్నం చేస్తూనే ఉన్నాడు. మనిషి రేపటి ప్రయాణానికి సైన్సు సర్వదా సహాయకారి అయ్యింది. ఎప్పుడో నలభయ్యేళ్ళ కింద విన్న మధురగీతం మళ్ళీ ఇప్పుడు ఆస్వాదించాలనుకుంటే-వినడానికి వీలవుతుంది. ఇంట్లో కూర్చుని విదేశంలో జరుగుతున్న క్రికెట్ మ్యాచ్ చూడగలుగుతున్నాం. మనిషి ఆరోగ్యం కాపాడడానికి ఎక్కడ ఏ దేశంలో ఏ శాస్త్రవేత్త మందు కనిపెట్టినా, అది అనతికాలంలో మనకు ఇక్కడ లభిస్తోంది. ఇవన్నీ ఆధ్యాత్మిక శక్తి వల్లనో, దైవానుగ్రహం వల్లనో, జరగడం లేదు.

కుల, మత, ప్రాంతీయ భేదాలు తగ్గించడానికి విజ్ఞాన శాస్త్రం నిరంతరం కృషి చేస్తూనే వచ్చింది. అది ఎలాగా? అని అంటారేమో! బస్సులు, రైళ్ళు, విమానాలు అన్నీ సైన్సు ఫలితాలే కదా? వాటిలో మనుషులంతా ఏ భేదాలు లేకుండా ప్రయాణాలు చేస్తున్నారు కదా? ఒక దళితుణ్ణి తన ఇంటి ప్రహరీ గోడ బయట నిలబెట్టిన ఛాందసుడు నోరు మూసుకుని ప్రయాణాల్లో పక్క సీటు ఇవ్వాల్సిందే. హోటళ్ళలో ఎవరు వంట చేస్తున్నారో తెలియదు. పక్కన కూర్చుని తిని వెళుతున్నది ఎవరో తెలియదు. విజ్ఞాన శాస్త్రం అందిస్తున్న ఆధునికత, నాగరికత, మనుషులందరినీ ఒక్కటిగా ఒక చోట కలపడానికి ప్రయత్నిస్తూనే ఉంది. కానీ, సమాజంలోని కొంత మంది కుటిల మనస్కుల వల్ల పూర్తి ఫలితాలు లభించడం లేదు. అమెరికాలో జాత్యహంకారం బుసలు కొడుతూ ఉంటే, ఇక్కడ మన దేశంలో కులమతాల దురహంకారం రొమ్ము విరుచుకు తిరుగుతోంది. ఏమైనా ఈ దేశంలో అన్ని మతాల మత గురువులు, మత ప్రబోధకులు, రాజకీయ నాయకులు విజ్ఞానశాస్త్రం ఇచ్చిన నీడలో తలదాచుకుంటున్నారు. అయితే ఆ విషయం ధైర్యంగా ఒప్పుకునే నిజాయితీ వారికి లేదు. ఒప్పుకుంటే తమకు తాము కల్పించుకున్న పవిత్రత-మహిమ-గౌరవం-విలువ అన్నీ కుప్పకూలి పోతాయని వారి భయం. భ్రమల్లో బతకడమే వారికి ఇష్టం! కొందరు మూఢ భక్తులు, అనుచరులు తమ చుట్టూ ఉంటే చాలు, ప్రపంచమే తమ చుట్టూ ఉందని సంతృప్తి పడుతుంటారు.

విజ్ఞాన శాస్త్రమంటే ఏముంది, కేవలం సాంకేతిక పరిజ్ఞానమే కదా? అని కొందరు దాన్ని తేలికగా తీసివేయాలని చూస్తారు. నిజమే! విజ్ఞానమే తరువాత సాంకేతిక పరిజ్ఞానంగా మారుతుంది. అందుకే శాస్త్రవేత్తలు, సాంకేతిక నిపుణులు కలిసి చాలా చాలా శ్రమించాల్సి వస్తుంది. ఇక్కడే రుషులు, ఆధ్యాత్మికవేత్తలు, మత గురువులు అందరూ ఘోరంగా విఫలమవుతూ వచ్చారు. సైన్సు, టెక్నాలజీగా మారి ప్రజలకు ఉపయోగ పడ్డట్టు, ఈ ఆధ్యాత్మికవేత్తల బోధనలు సామాన్యుడి దైనందిన జీవితంలో ఉపయోగపడడం లేదు. వీరి అంతర్గత, ఆత్మశక్తి వల్ల, తపోశక్తి వల్ల, ఆధ్యాత్మిక శక్తి వల్ల, దైవ ప్రార్థనల వల్ల, నమాజులు, ప్రేయర్ల వల్ల చిన్న గుండు సూదిని కూడా కదలించలేకపోతున్నారు. శతాబ్దాల కాలంలో వారి వల్ల మానవులకు ఉపయోగపడే పని ఏమైనా జరిగిందా? జరగలేదు కదా? గురువు భ్రమల్లో ఉంటూ తన శిష్యులను కూడా భ్రమల్లో ఉండమని ఉద్భోదిస్తాడు తప్ప-నికరంగా సమాజానికి జరిగిన మేలు ఏముంటుంది?

ఊర్ధ్వ లోకం కోసం, పుణ్యం కోసం, మోక్షం కోసం వెంపర్లాడుతున్న వారికి-చుట్టూ ఉన్న ప్రపంచం కనబడదు. అందులో వున్న మంచి గాని, మానవత్వం గానీ, సేవా భావన గానీ కనపడదు. నూతన ఆవిష్కరణల కోసం పడే తపన వారిలో వుండదు. కొత్త మార్గాల్ని అన్వేషించాలన్న ఉత్సుకత ఉండదు. వేల ఏళ్ళ నాడు పూర్వీకులు నిర్ణయించిన మార్గదర్శకాలే వారికి ఆదర్శం. ఎవరైనా సరే, పుచ్చిపోయిన కర్ర పట్టుకుని ఎవరి మీదా అజమాయిషీ చేయలేరు కదా? కానీ, వారు ఆ విషయం గ్రహించుకోరు. వేల ఏళ్ళ నాటి సంప్రదాయపు కర్రలతో ఇటు సమకాలీన, అటు భవిష్యత్ తరాల్ని అజమాయిషీ చేయాలనుకుంటారు. వారి ఆలోచనలు ఎక్స్‌పైరీ అయిపోయిన మందుల్లాంటివని, అవి సమాజానికి హాని చేస్తాయని గ్రహించుకోరు. విజ్ఞానశాస్త్రం ఎప్పుడూ నిత్య నూతనం గనుక, నిరంతరం మారుతూ తనను తాను అప్‌డేట్ చేసుకుంటుంది. అందువల్ల అది ఎక్స్‌పైర్ అయ్యే ప్రసక్తే ఉండదు. ఇప్పుడు మనల్ని మనం ఒక ప్రశ్న వేసుకోవాలి. కాలం చెల్లిన విధానాల్ని, విలువల్ని పట్టుకుని వేలాడుదామా? లేక కాలంతో పాటు వేగంగా ముందుకు కదులుదామా? మరొక ముఖ్య విషయమేమంటే సైన్సు అనేది సత్యాన్వేషణలో ఉపయోగించే ఒక పరికరం! అయితే, దాన్ని ఉపయోగించే తీరును బట్టే మళ్ళీ... ఫలితాలుంటాయి. హెచ్.నరసింహయ్య బెంగుళూరు విశ్వవిద్యాలయానికి వైస్ ఛాన్సలర్‌గా ఉన్నప్పుడు వైజ్ఞానిక దృక్పథం గురించి డిగ్రీ స్థాయి విద్యార్థులకు ఒక పాఠ్యగ్రంథం ఏర్పాటు చేశారు. తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు వైజ్ఞానిక స్పృహ కలిగి ఉంటే, అది పిల్లలకు లాభదాయకమౌతుంది. అలా అలా రాబోయే తరాలు లాభపడతాయి. వైజ్ఞానిక దృక్పథం గురించి మనం మన రాజ్యాంగంలో పొందుపర్చుకున్న అంశాన్ని నిరంతరం గుర్తుంచుకుంటూ, భావితరాల్ని తీర్చిదిద్దుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరి మీద ఉంది. అలాగే 'ఛేంజ్ ఈజ్ ది ఫినామినన్ ఆఫ్ లైఫ్' అనేది కూడా గుర్తుంచుకోవాలి!

## 'నేటియువత' ఆధ్వర్యంలో నేతాజి జయంతి



నకరికల్లు. ప్రజాపాలన : మండల కేంద్రమైన నకరికల్లులో నేటి యువత ఆధ్వర్యంలో నేతాజీ సుభాష్ చంద్రబోస్ 125వ జయంతి కార్యక్రమం ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా జవ్వాజి వెంకట సుబ్బయ్య మాట్లాడుతూ నేతాజి గొప్ప స్వాతంత్ర్య సమరయోధుడని, ఒకవైపు గాంధీజీ మొదలైన నాయకులందరూ అహింసావాదం తోనే స్వరాజ్యం సిద్ధిస్తుందని నమ్మి పోరాటం సాగిస్తుంటే సుభాష్ చంద్రబోస్ మాత్రం సాయుధ పోరాటం ద్వారా ఆంగ్లేయులను దేశం నుంచి తరిమి కొట్టవచ్చునని నమ్మి ఆచరణలో పెట్టిన మహనీయుడని కొనియాడారు. ఈరోజు నేటి యువత ఆధ్వర్యంలో ఇటువంటి కార్యక్రమం చేయటం చాలా ఆనందంగా ఉందని అన్నారు. అదేవిధంగా కోటపాటి వీరాంజనేయులు మాట్లాడుతూ ఇలాంటి మహనీయుని స్మరించుకోవడం చాలా ఆనందంగా ఉందని ఇలాంటి కార్యక్రమాలు ఎన్నో చేస్తామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో జూలకంటి సుబ్బారావు, షేక్ నాగూర్, ఉదయమని వెంకటేష్, చల్లా శ్రీనివాసరావు, నరసింహులు, కండక్టర్ వెంకటేశ్వర్లు, యలమర్తి రాము, బాబు చట్టు బుజ్జి తదితరులు పాల్గొన్నారు.

## ఎస్ఈసీ వ్యాఖ్యలు బాధించాయి: ఏపీ ఎన్జీవో



విజయవాడ, జనవరి 23 (ప్రజాపాలన) : రాష్ట్ర ఎన్నికల కమిషనర్ నిమ్మగడ్డ రమేశ్ కుమార్ వ్యాఖ్యలు తమను బాధించాయని ఏపీ ఎన్జీవో అధ్యక్షుడు చంద్రశేఖర్ రెడ్డి అన్నారు. ఎస్ఈసీ ఎన్నికల నోటిఫికేషన్ విడుదల చేసిన తర్వాత చంద్రశేఖర్‌రెడ్డి మీడియాతో మాట్లాడుతూ... ఉద్యోగుల పట్ల ఎస్ఈసీ వైఖరి సరిగాలేదన్నారు. అద్దం చాటున దాక్కుని ఎస్ఈసీ ప్రెస్‌మీట్ నిర్వహించారు.. మీవే ప్రాణాలు కానీ, ఉద్యోగులవి ప్రాణాలు కాదా అని ప్రశ్నించారు. తాము ఎన్నికల విధుల్లో పాల్గొని ప్రాణాలు పోగొట్టుకోవాలా అని ఆవేదన వ్యక్తం చేశారు. "ఎన్నికల విధుల్లో పాల్గొనక పోతే దుష్పరిణామాలు ఉంటాయని రాష్ట్ర ఎన్నికల కమిషనర్ హెచ్చరికలు చేయడం సరికాదు. కరోనా సమయంలో ప్రభుత్వ ఉద్యోగులు ప్రాణాలకు తెగించి సేవలందించారు. ఆ విషయాన్ని ఎస్ఈసీ ఎందుకు మర్చిపోయారు. మా విజ్ఞప్తిని తోసిపుచ్చి నోటిఫికేషన్ జారీ చేయడం సమంజసం కాదు. ఉద్యోగులను చంపి ఎన్నికలు నిర్వహిస్తారా. ఉద్యోగుల ప్రాణాలకు ఎస్ఈసీ భరోసా ఇస్తారా?. భయంతో ఎన్నికల విధులు నిర్వహించలేం. ఉద్యోగులను తొలగిస్తామని భయపెట్టి ఎన్నికలు నిర్వహిస్తారా?. ఆరోగ్యం బాగా లేక సెలవులో ఉంటే ఉద్యోగిని తొలగించారు. ఇంకా ఎంతమంది ఉద్యోగులపై చర్య తీసుకుంటారు. 'ఇప్పుడిప్పుడే కరోనా వ్యాక్సిన్ అందుబాటులోకి వస్తోంది. ఫ్రంట్‌లైన్ వారియర్స్‌గా ఉద్యోగులకు వ్యాక్సిన్ అవసరం. పంచాయతీ ఎన్నికలకు రెండున్నరేళ్లుగా లేని తొందర ఈ రెండు నెలల్లోనే ఎందుకు. జీహెచ్ఎంసీ ఎన్నికల్లో చాలా మంది ఉద్యోగులకు కరోనా వచ్చింది. కేరళలోనూ అదే పరిస్థితి. వ్యాక్సిన్ వేసుకున్న తర్వాతే ధైర్యంగా ఎన్నికల విధుల్లో పాల్గొనగలం. ఏకపక్షంగా నోటిఫికేషన్ జారీ చేయడాన్ని ఖండిస్తున్నాం. అవసరమైతే ఎన్నికల బహిష్కరణకు వెనుకాడేది లేదు. ఉద్యోగుల శవాలపై ఎన్నికలు నిర్వహిస్తారా?. మా ప్రాణాలు కాపాడమని సుప్రీంకోర్టును కోరాం. సుప్రీంకోర్టు నిర్ణయం ప్రకారం తదుపరి కార్యాచరణ ఉంటుంది" అని చంద్రశేఖర్‌రెడ్డి తెలిపారు.

# రోడ్డు ప్రమాదాల నివారణకు రోడ్డు సేఫ్టీ ఎడ్యుకేషన్ అవసరం

## నరసరావుపేట శాసనసభ సభ్యులు డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాస రెడ్డి









నరసరావుపేట. ప్రజాపాలన : నరసరావుపేట పార్లమెంటు కేంద్రంలో మునిసిపల్ స్టేడియం ఆవరణలో శనివారం నుండి ప్రారంభమై వారం రోజులు వరకు జాతీయ స్థాయి ఒంగోలు వృషభరాజముల బండ లాగుడు ప్రదర్శన లో ఏర్పాటు చేసిన స్టాల్స్ లో రోడ్డు సేఫ్టీ యన్ .జి.ఓ ప్రెసిడెంట్ ఆర్. కె. దుర్గ పద్మజ రోడ్డు సేఫ్టీ అవగాహన తో కూడిన ఫోటో ఎక్సబిషన్ స్టాల్ ను ఏర్పాటు చేయడం జరిగిందని పేర్కొన్నారు.

ఈ స్టాల్ ను నరసరా వుపేట శాసనసభ సభ్యులు డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి , వినుకొండ శాసనసభ సభ్యులు బొల్లా బ్రహ్మ నాయుడు , చిలకలూరిపేట మాజీ శాసనసభ్యులు మర్రి రాజశేఖర్ ద్వారా ప్రారంభించారు. నరసరావుపేట శాసనసభ సభ్యులు డాక్టర్ గోపి రెడ్డి శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ మన ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి రోడ్డు ప్రమాదాల నివారణకు అత్యంత ప్రాధాన్యత నిస్తున్నారు అని, ఈ ముప్పయి రెండవ జాతీయ రహదారి భద్రతా కార్యక్రమాలలో ఎన్నడూ లేని విధంగా పార్లమెంటు సభ్యులు శాసనసభ సభ్యులను భాగస్వామ్యం చెయ్యడం చాలా సంతోషంగా ఉందని, మరి ఇక్కడ జరిగే కార్యక్ర మంలో వేలాదిమంది వాహనదారు ల కు రోడ్డు భద్రత పై అవగాహన కోసమే ఈ స్టాల్ ఏర్పాటు చేపించ డం జరిగింది అని పేర్కొన్నారు. వినుకొండ శాసనసభ సభ్యులు బొల్లా బ్రహ్మ నాయుడు మాట్లాడు తూ రోడ్డు సేఫ్టీ స్టాల్ ఏర్పాటు చేయడం మంచిది అని పేర్కొన్నారు. నిర్వాహకులు పద్మజ మాట్లాడుతూ ఈ యొక్క స్టాల్ ద్వారా కరపత్రాలు పంపిణీ,చేయడం ముఖ్యంగా రోడ్డు భద్రతా చట్టం మరియు పెనాల్టీలు గురించి వాహనవినియోగదారులకు తెలియజేయడం జరిగింది అని అన్నారు. ఈ యొక్క స్టాల్ లో మా ప్రతినిధి ఒకరు నిరంతరం అందుబాటులో ఉండటం జరుగుతుంది పద్మజ తెలుపుతూ మా కు ఈ అవకాశం ఇచ్చిన నిర్వాహకులు బొడ్లపాటి సుబ్బారెడ్డి కి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## పుస్తకాలతో స్నేహాన్ని పెంచుకోవాలి: మురళీకృష్ణ






వేటపాలెం, ప్రజాపాలన: పుస్తకాలతో విద్యార్థులు స్నేహాన్ని పెంచుకోవాలని జెఎన్టియు, కాకినాడ డైరక్టర్ గ్రీన్ క్యాంపస్ ఇనిషియేటివ్స్ డాక్టర్ కెవిఎస్ జి మురళీకృష్ణ అన్నారు. స్థానిక సెయింట్ ఆన్స్ కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజిలో శనివారం బి.టెక్ మొదటి సంవత్సర విద్యార్థులకు నిర్వహించిన పరిచయ కార్యక్రమములో ముఖ్య అతిధిగా పాల్గొని మాట్లాడారు. ప్రతి విద్యార్థి డైరి రాసే అలవాటును పెంచుకోవాలని, పుస్తకాలతో స్నేహాన్ని పెంచుకోవాలని, తాము నేర్చుకొన్న విషయాన్ని ఆచరణలో పెట్టాలన్నారు. మంచి స్నేహితులను ఎంచుకొని సమిష్టిగా అభివృద్ధి చెందాలని, ఇంజినీర్ల వలన సమాజము ఉన్నత మార్గములో పయనిస్తుందని, సమాజం అభివృద్ధి పథములో పయనించటానికి తమవంతు కృషి చేయాలన్నారు.

విద్యార్థుల తల్లితండ్రులు తమ పిల్లల చదువుపట్ల సరియైన శ్రద్ధ వహించాలని తెలిపారు. ఇంజినీరింగ్ అభ్యసించే విద్యార్థినిలకు కేంద్ర ప్రభుత్వము అందించే ప్రతిభా స్కాలర్ షిప్ లు రాష్ట్రంలో అందరికన్నా ఎక్కువగా తమ విద్యార్థినిలకే అందాయన్నారు. అనంతరం కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పొగడదండ రవికుమార్ మాట్లాడుతూ కళాశాలలో చేరిన ప్రతి విద్యార్థి పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకోవటం జరుగుతుందన్నారు. విద్యార్థులకు ఆధునిక ల్యాబ్ సౌకర్యాలు కల్పించినట్లు, అనుభజ్ఞులైన అధ్యాపకులతో అంతర్జాతీయ ప్రమాణాలతో విద్యాబోధన, విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తుకు పాటు పడతామన్నారు. కళాశాలలో ఉన్న సీమెన్స్ డెవలప్మెంట్ సెంటర్, టిసియస్ వారి ఐ.ఆర్.యమ్ సెంటర్, ఇస్రో వారి డేటా కలక్షన్ సెంటర్, ఇ. యంత్ర మొదలైన వాటి గూర్చి తెలిపారు. వీటిని కళాశాలలో ఏర్పాటు చేయటం వలన విద్యార్థులకు అత్యున్నత స్థాయిలో ట్రైనింగ్ ఇవ్వటం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమములో కళాశాల సెక్రటరి వనమా రామకృష్ణారావు, కరస్పాండెంట్ శ్రీమంతుల లక్ష్మణరావు, అడ్మినిస్ట్రేటివ్ మేనేజర్ ఆర్. వి. రమణమూర్తి, డైరెక్టర్ సి సుబ్బారావు, ఫస్ట్ ఇయర్ కోఆర్డినేటర్ యస్. అమర్నాథ్ బాబు, వివిధ విభాగాధిపతులు, అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది, మొదటి సంవత్సర విద్యార్థులు వారి తల్లితండ్రులు పాల్గొన్నారు.

## పచ్చదనం పరిశుభ్రత పై ప్రత్యేక శ్రద్ధ వహించాలి

### డిప్యూటీ డీఈఓ ఎం వెంకటేశ్వరరావు



వేటపాలెం, ప్రజాపాలన: పాఠశాలలో పచ్చదనం పరిశుభ్రత పై ప్రత్యేక శ్రద్ధ వహించాలని పర్చూరు డిప్యూటీ డీఈఓ ఎం వెంకటేశ్వరరావు అన్నారు. శనివారం ఆయన స్థానిక ప్రభుత్వ గిరిజన ఆశ్రమ ప్రాథమికోన్నత పాఠశాలలో ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయుల పనితీరును పరిశీలించి, విద్యార్థుల ప్రతిభను పరీక్షించారు. పాఠశాలలో మొక్కలు నాటి పచ్చదనం పెంచాలన్నారు. మరుగుదొడ్ల నిర్వహణకు ప్రభుత్వం అందించే అమ్మడికి కేటాయించిన నిధుల్లో పారిశుధ్యం మెరుగుకు వినియోగించాలని సూచించారు. పాఠశాలలో విద్యార్థుల సంఖ్య పెంచేందుకు శ్రద్ధ వహించాలని మొత్తం 114 మంది పాఠశాలలో నమోదు కాగా శనివారం 24 మంది హాజరుపై ప్రశ్నించాగా కరోనా కారణంగా 6,9 వ తరగతులు మాత్రమే నిర్వహించుచున్నామని ప్రిన్సిపల్ గ్రేసి వివరించారన్నారు. అనంతరం విద్యార్థులకు అందిస్తున్న భోజనం వంటశాలలో పరిశీలించి విద్యార్థుల ప్రగతి స్థాయిని పెంచవలసిందిగా ఆదేశించామన్నారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి ఏకాంబరేశ్వరరావు, హెచ్ డబ్ల్యూ వో వెంకట స్వామి పాఠశాల ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# రైతులకు తక్కువ ఖర్చుతో ఆధునిక వ్యవసాయం అందిస్తున్నాం







- ఎమ్మెల్యే గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి.
- నరసరావుపేట లో కంనుల పండుగగా జాతీయ ఒంగోలు వృషభ రాజుల బండలాగుడు ప్రదర్శన.
- ముఖ్యఅధితులుగా వినుకొండ ఎమ్మెల్యే బొల్లా బ్రమ్మనాయుడు , చిలకలూరిపేట మాజీ ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్.

నరసరావుపేట. ప్రజాపాలన : నరసరావుపేట పట్టణం డీఎస్ఏ స్టేడియం నందు అంగరంగ వైభవంగా "గోపిరెడ్డి వెంటేశ్వరరెడ్డి మెమోరియల్ జాతీయ స్థాయి ఒంగోలు జాతి వృషభ రాజుల బండలాగుడు ప్రదర్శన మరియు ఆవుల అందాల ప్రదర్శన'' కార్యక్రమం ప్రారంభించిన స్థానిక శాసన సభ్యులు డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి , ముఖ్య అతిధులుగా పాల్గొన్న వినుకొండ శాసన సభ్యులు బొల్లా బ్రహ్మనాయుడు , చిలకలూరిపేట నాయకుల మర్రి రాజశేఖర్ పాల్గొన్నారు. నరసరావుపేట పట్టణం లో శాసనసభ్యులు డా.గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి ఆధ్వర్యంలో వారి ప్రోద్భలం తో గోపిరెడ్డి వెంటేశ్వరరెడ్డి మెమోరియల్ జాతీయ స్థాయి ఒంగోలు జాతి వృషభ రాజుల బండలాగుడు ప్రదర్శన మరియు ఆవుల అందాల ప్రదర్శన కార్యక్రమంలో ది.23-01-2021 నుండి 29-01-2021 వరకు అంగరంగ వైభవంగా జరుగనున్న నేపద్యంలో నేడు శాసనసభ్యులు డా.గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి చేతులమీదుగా ఈ పోటీలు ప్రా రంభించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధులుగా వినుకొండ శాసనసభ్యులు .బొల్లా బ్రహ్మనాయుడు , చిలకలూరిపేట మాజీ శాసనసభ్యులు మర్రి రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు. ఈ ప్రదర్శన కార్యక్రమంలో గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ రెండు పండుగల మధ్య ఈ కార్యక్రమంలో పాల్గొనటం చాలా సంతోషంగా ఉందని అన్నారు. ముఖ్యంగా రైతులు చాలా సంతోషంగా ఉన్నారని, మా అందరివి కూడా గ్రామీణ ప్రాంతాలేనని,వృషభ రాజుల ప్రదర్శనలు మాత్రమే కాకుండా వ్యవసాయ స్టాల్స్ కూడా ఏర్పాటు చేసాం.

తక్కువ ఖర్చుతో ఆధునిక వ్యవసాయ విధానాలు అమలు చేస్తాం అని అన్నారు. గతంతో పోల్చుకుంటే అధికంగా రైతులు ఈ పోటీలకు రావటం చాలా ఆనందంగా ఉందని,. దాదాపు 15 లక్షల రూపాయల నగదును బహుమతి రూపంలో అందచేస్తునమని తెలిపారు. కొద్దీ రోజుల క్రితమే ముఖ్యమంత్రి చేతుల మీదగా గో పూజ కార్యక్రమం ఇదే వేదిక పై జరగటం మీ అందరికి విదితమేనని, మొదటి రోజు 47 జతల ఎడ్లు పోటీలకు రావటం ఒక రికార్డ్, రైతులలో నూతనోత్సాహం నింపడానికి ఇటువంటి కార్యక్రమాలు చాలా తోడ్పాటు అందిస్తామని అన్నారు.





# ఎంపీ అభ్యర్థిగా అవినాష్..



**విజయవాడ, జనవరి 23, (ప్రజాపాలన) :** రాష్ట్ర రాజకీయాల్లో కీలకమైన నగరం విజయవాడ. ఇక్కడ పట్టు సాధిస్తే..రాష్ట్రంలోనే పట్టు సాధించినట్టు నాయకులు భావిస్తారు. రాష్ట్రం నడిబొడ్డున ఉన్న ఈ నగరం ఉమ్మడి రాష్ట్రంలోనే రాజకీయ రాజధానిగా పేరొందింది. అలాంటి కీలక నగరంలో గత ఎన్నికల్లో వైసీపీ ప్రభంజనంలోనూ ఆ పార్టీ ఎంపీ సీటు కోల్పోయింది. ఇప్పుడు కూడా విజయవాడలో వైసీపీకి ఎంపీ అభ్యర్థి లేక పోవడం గమనార్హం. బలమైన సామాజిక వర్గం డామినేషన్ ఎక్కువగా ఉన్న విజయవాడలో కేశినేని నాని .. టీడీపీ తరఫున వరుసగా రెండు సార్లు ఎన్నికయ్యారు. పార్టీలతో సంబంధం లేకుండా ప్రజల్లో మాస్ లీడర్‌గా ఆయనకు పేరుంది. అందుకే టీడీపీ నుంచి మహామహులు చిత్తుగా ఓడినా ఆయన మాత్రం విజయవాడ ఎంపీగా వరుసగా రెండోసారి జయకేతనం ఎరుగవేశారు. ఇప్పుడు ఈయనను బలంగా ఢీకొనాలంటే.. ఇంతకన్నాబలమైన స్థానిక నేతను ఇక్కడ రంగంలోకి దింపాలి. గత ఎన్నికల్లో పొట్లూరి వరప్రసాద్(పీవీపీ) వైసీపీ తరఫున పోటీ చేశారు. అయితే.. ఆయన స్థానికంగా ఉండరనే ప్రచారం ఎక్కువగా జరిగింది. ఓడిపోయిన తర్వాత.. పీవీపీ.. విజయవాడ ముఖం కూడా చూడలేదు. అడపాదడపా వచ్చినా.. తన వ్యాపారాలు.. వ్యవహారాల వరకే పరిమితమవుతున్నారు. దీంతో ఇక్కడ వైసీపీకి ఎంపీ అభ్యర్థి అత్యవసరం అయ్యారు. జగన్ విజయవాడపై ప్రత్యేకంగా దృష్టిపెట్టారు. రాజధాని వికేంద్రీకరణ నేపథ్యంలో కార్పొరేషన్‌తో పాటు వచ్చే ఎన్నికల్లో పార్లమెంటు సీటును గెలవాలన్న కసితో ఉన్నారు. అందుకే దేవినేని అవినాష్ లాంటి వాళ్లను పార్టీలో చేర్చుకుని ఎంతో ప్రాధాన్యత ఇస్తున్నారు. ప్రస్తుతం ఉన్న పరిస్థితిలో స్థానిక నేతను ఇక్కడ దింపితే.. వైసీపీ గెలుపు గుర్రం ఎక్కడం ఈజీ అవుతుందని అంటున్నారు పరిశీలకులు. అందునా కమ్మ సామాజిక వర్గ నేతకే పార్లమెంటరీ పగ్గాలు ఇవ్వాలని చూస్తున్నారు. ఈ క్రమంలో వైసీపీలో స్థానికంగా ఉన్న నేతలపై జగన్ దృష్టి సారించినట్టు తెలుస్తోంది. వీరిలో గతంలో తూర్పు నియోజకవర్గం నుంచి గెలిచిన యలమంచిలి రవి పేరు వినిపిస్తోంది. అయితే, ఆయన ఆర్థికంగా కొంత వీక్‌గా ఉన్నారు. గత అసెంబ్లీ ఎన్నికల్లో టికెట్ ఇవ్వకపోవడానికి ఇదే కారణమని అంటున్నారు. ఇక, విజయవాడ ఇంచార్జ్ గా ఉన్న బొప్పన భవకుమార్ కూడా ఎంపీ అభ్యర్థిగా బరిలో నిలవాలని ఉన్నా.. అటు ఆర్థికంగా.. ఇటు కేడర్ పరంగా కూడా ఆయన వీక్‌గానే ఉన్నారు. గత ఎన్నికల్లో ఇంత వేవ్‌లోనూ తూర్పులో ఇంత వేవ్‌లోనూ భారీ తేడాతో ఓడడంతో జగన్ భవకుమార్‌ను నమ్మలేక నగర పార్టీ అధ్యక్ష పదవి ఇచ్చి సైడ్ చేసేశారు. మరోవైపు.. టీడీపీ నుంచి వైసీపీలో చేరిన గన్నవరం నియోజకవర్గానికి చెందిన దాసరి జైరమేష్ పేరు బలంగా వినిపిస్తున్నట్టు తెలుస్తోంది. ఈయన గతంలో విజయవాడ ఎంపీగా టీడీపీ నుంచి పోటీ చేసి పర్వతనేని ఉపేంద్ర(కాంగ్రెస్)పై పోటీ చేసి ఓడిపోయారు. అయితే.. కమ్మ సామాజిక వర్గంలో మంచి గుర్తింపు ఉండడంతోపాటు.. ఆయనకు ఆర్థికంగా కూడా బలం ఉంది. ఇక ఆయన సోదరుడు బాలవర్ధన్ రావు గన్నవరం ఎమ్మెల్యేగా రెండుసార్లు గెలిచారు. పైగా వివాదరహితులుగా దాసరి సోదరులకు పేరుండడంతో పాటు గత ఎన్నికలకు ముందే వీరు వైసీపీలో చేరారు. దీంతో ఈయనకు అవకాశం ఇస్తే.. బెటరనే వాదన ఉంది. అదే సమయంలో కమ్మ వర్గానికే చెందిన కొందరు పారిశ్రామిక వేత్తలు కూడా ఈ రేసులో ముందున్నారు. మరి జగన్ ఈ అవకాశం ఎవరికి ఇస్తారో ? చూడాలి.

# మధ్య తరగతికి పెద్ద పీట



**న్యూఢిల్లీ, జనవరి 23, (ప్రజాపాలన) :** కరోనా కరోనా కరోనా అని ఏడాది నుంచి దేశం మొత్తం దెబ్బ తినిపోయింది. ఈ టైంలో కేంద్రం ఆదుకునే ప్రయత్నాలు చేస్తోంది. ఇక బడ్జెట్ టైం కావడంతో.. దేశం మొత్తం బడ్జెట్ లో ఏం ఉండబోతున్నాయి.. సెంట్రల్ మినిస్టర్ నిర్మలా సీతారామన్ మధ్య తరగతికి ఎలాంటి వరాలు ఇవ్వబోతున్నారు అనే పాయింట్ హాట్ టాపిక్‌గా మారింది. ఇక నిర్మలమ్మ బడ్జెట్ లో కరోనా కారణంగా లాస్ అయిన వారికి ఓ దారి చూపే ప్రయత్నాలు చేస్తున్నారట. ఇన్నాళ్లు ఎలా ఉన్నా.. ఇకపై ఆ కష్టాలను గట్టెక్కించేలా బడ్జెట్ రూపొందిస్తున్నట్లు తెలుస్తోంది. ఇన్నాళ్లు వచ్చిన అన్ని బడ్జెట్ లు ఎలా ఉన్నా.. రాబోయే బడ్జెట్ లో మాత్రం.. మధ్య తరగతికి వరాలు కురిపించేలా ప్రయత్నాలు చేస్తున్నారట సెంట్రల్ మినిస్టర్ నిర్మలా సీతారామన్. ముఖ్యంగా మూడు నిర్ణయాలు అందరికీ ఆశలు పెంచేలా.. కష్టాల నుంచి కాస్త గట్టెక్కించేలా ఉండబోతున్నట్లు టాక్ బయటికి వచ్చింది. ముఖ్యంగా పీపీఎఫ్ పై అందరికీ ఇంట్రస్ట్ క్రియేట్ అయ్యే నిర్ణయాలు తీసుకోబోతున్నట్లు పొలిటికల్‌గా టాక్ నడుస్తోంది. పీపీఎఫ్ ఇన్వెస్ట్ మెంట్ పరిమితిని రెట్టింపు చేసే అవకాశాలు కనిపిస్తున్నాయి. ప్రస్తుతం పబ్లిక్ ప్రావిడెండ్ ఫండ్ లో లక్షన్నర వరకు మాత్రమే ఇన్వెస్ట్ చేసే అవకాశం ఉంది. అయితే.. ఈ అవకాశాన్ని.. డబుల్ చేస్తారట. అంటే.. మూడు లక్షల వరకు ఇన్వెస్ట్ చేసే ఛాన్సెస్ ఉన్నాయట. దీనిపై ఐసీఎఐ ప్రతిపాదనలు పంపినట్లు తెలుస్తోంది. ఈ ప్రతిపాదనకు సానుకూలంగా సెంట్రల్ గవర్నమెంట్ స్పందిస్తే.. మిడిల్ క్లాస్ కి బెన్ ఫిట్ కలగనుంది. పన్ను చెల్లించే వారికి పన్ను మినహాయింపు పరిమితి పెంచితే.. ఆర్థికంగా ఉపయోగపడనుంది.

వారి సేవింగ్స్ పెరుగుతా యని.. ఐసీఏఐ అంచనా వేస్తోంది. ఇక కరోనా టైంలో.. అందరికీ వైద్య ఖర్చులు పెరిగిపోయాయి. ప్రతి హెల్త్ ప్రాబ్లమ్ ని పెద్దగా చూడడం కూడా దీనికి రీజనే. అయితే.. ఇన్సూరెన్స్ చెల్లించే విషయంలో కూడా పాతిక వేలు మినహాయింపు సరిపోదని.. మెడికల్ కవరేజి మొత్తం పై మినహాయింపు ఇవ్వాలనే డిమాండ్ వినిపిస్తోంది. ఈ డిమాండ్ కి కూడా సెంట్రల్ గవర్నమెంట్ నుంచి.. సానుకూల స్పందన వచ్చేలా కనిపిస్తోంది. ఇవన్నీ వచ్చే బడ్జెట్ లోనే నిర్ణయాలు జరుగుతాయని.. మరికొన్ని ప్లాన్స్ లో కూడా మెయిన్‌గా మిడిల్ క్లాస్ కి ఊరట ఇచ్చేలా నిర్ణయాలు తీసుకోబుతున్నారని.. కేంద్ర ప్రభుత్వం లెక్కల ప్రకారం.. సెంట్రల్ మినిస్టర్ నిర్మలా సీతారామన్.. ఆచి తూచి బడ్జెట్ ప్రిపేర్ చేస్తున్నారని.. పీఎం మోడీ నుంచి కూడా ఇలాంటి సజెషన్స్ వచ్చానేది టాక్. సో.. వచ్చే బడ్జెట్ లో ఎలాంటి నిర్ణయాలు ఉండబోతున్నాయి అనేది నేషనల్ వైడ్ గా పొలిటికల్ సర్కిల్స్‌లో ఇంట్రస్ట్ క్రియేట్ అయింది

# పీకే సక్సెస్ రేట్ ఎంత



**చెన్నై, జనవరి 23 (ప్రజాపాలన) :** ఎన్నికల వ్యూహకర్త ప్రశాంత్ కిషోర్ సక్సెస్ రేట్ మరికొద్దినెలల్లో తేలిపోనుంది. తమిళనాడు, పశ్చిమ బెంగాల్ ఎన్నికల తర్వాత ప్రశాంత్ కిషోర్ పరిస్థితి తేలనుంది. ఇప్పటి వరకూ ప్రశాంత్ కిషోర్ రాజకీయ పార్టీల్లో ప్రముఖ వ్యక్తిగా మారారు. ఆయన డీల్ కు అంగీకరిస్తే చాలన్న పరిస్థితుల్లో పార్టీలు ఉన్నాయి. వరస విజయాలతో ఊపు మీదున్న ఎన్నికల వ్యూహకర్త ప్రశాంత్ కిషోర్ కు కొత్త ఏడాది లో జరిగే ఎన్నికలు ఎలాంటి అనుభవాలు పంచుతాయన్నది హాట్ టాపిక్ గా మారింది.ప్రశాంత్ కిషోర్ మంచి ఎన్నికల వ్యూహకర్త. ఆయన టీంతో దిగితే విజయం ఖాయమన్న ధీమా అనేక రాజకీయ పార్టీల్లో నెలకొంది. ప్రధానంగా ఆంధ్రప్రదేశ్ లో వైఎస్ జగన్ 151 సీట్ల అత్యధిక మెజారిటీతో విజయం సాధించడం వెనక ప్రశాంత్ కిషోర్ టీం కృషి ఉంది. ఏపీలో విజయం సాధించిన తర్వాత ఢిల్లీలో జరిగిన ఎన్నికల్లోనూ ప్రశాంత్ కిషోర్ ఆమ్ ఆద్మీ పార్టీకి ఎన్నికల వ్యూహకర్తగా పనిచేశారు. ఈఎన్నికల్లోనూ అరవింద్ కేజ్రీవాల్ విజయం సాధించడంతో ఆయనకు దేశ వ్యాప్తంగా డిమాండ్ పెరిగింది.అభ్యర్థుల ఎంపిక నుంచి ప్రచారం వరకూ అంతా ప్రశాంత్ కిషోర్ టీం చూస్తుండటం, సర్వే నివేదికలు ఎప్పటికప్పుడు ఇచ్చి అప్రమత్తం చేస్తుండటంతో అన్ని రాజకీయ పార్టీలు ఆయన వైపు మొగ్గు చూపుతున్నాయి. దీంతో తమిళనాడు, పశ్చిమబెంగాల్ లోనూ ప్రశాంత్ కిషోర్ ను ఎన్నికల వ్యూహకర్తగా నియమించుకున్నాయి. ప్రశాంత్ కిషోర్ బీజేపీ వ్యతిరేకి కావడంతో బీజేపీయేతర పార్టీలే ఆయన వైపు చూస్తున్నాయి. పశ్చిమ బెంగాల్ లో మమత బెనర్జీ రెండు విడతలుగా అధికారంలో ఉన్నప్పటికీ బీజేపీ నిలువరించి తట్టుకోవడానికి ప్రశాంత్ కిషోర్ సేవలను వినియోగించుకుంటున్నారు.ఇక తమిళనాడులో సయితం ప్రతిపక్ష డీఎంకే తన ఎన్నికల వ్యూహకర్తగా ప్రశాంత్ కిషోర్ ను నియమించుకుంది. రజనీకాంత్ కూడా రాజకీయాల్లోకి రానని చెప్పడంతో ఇక్కడ పీకే కు గెలుపు సులువే.

# జనరేషన్ గ్యాప్.. దూరంగా మాయావతి

**లక్నో, జనవరి 23 (ప్రజాపాలన) :** ఉత్తర్ ప్రదేశ్ రాష్ట్ర శాసనసభ ఎన్ని కలు మరో రెండేళ్లలో జరగబోతు న్నాయి. అయితే మాయావతి మా త్రం ఎక్కువగా ఢిల్లీలోనే గడుపుతు న్నారు. ఇటు సమాజ్ వాదీ పార్టీ, కాంగ్రెస్ పార్టీ ఎన్నికలకు సిద్ధమ వుతున్నా మాయావతి పార్టీలో మాత్రం ఆ జోష్ కన్పించడం లేదు. ఇప్పటికే మాయావతికి 65 ఏళ్లు వచ్చాయి. బహుశా వచ్చే రెండేళ్లలో జరిగే ఎన్నికల ఫలితాలు ఆమెకు ముఖ్యం. అయితే ఇందుకు భిన్నంగా మాయావతి వ్యవహరిస్తున్నారని బహుజన్ సమాజవ్ పార్టీలో విన్పిస్తుండటం విశేషం.మాయావతి ఒంటి చేత్తో పార్టీని నడిపిస్తారు. అయితే దాదాపు దశాబ్దకాలం నుంచి ఆమె అధికారానికి దూరంగా ఉంటూ వస్తున్నారు. ఇప్పటికే బీఎస్పీలోని అనేక మంది కీలక నేతలు పార్టీకి గుడ్ బై చెప్పేశారు. మరికొందరు ఎన్నికలకు ముందు పార్టీని వీడే అవకాశముందంటు న్నారు. అయినా మాయావతి మాత్రం ఇదేమీ పట్టించుకోవడం లేదు. కేంద్ర ప్రభుత్వ నిర్ణయాలు, రాష్ట్ర ప్రభుత్వం అనుసరిస్తున్న వైఖరిపై కూడా మాయావతి దూకు డుగా వెళ్లడం లేదు.దీంతో ఉత్తర్ ప్రదేశ్ లో మాయావతి పార్టీ పరిస్థితి నానాటికీ తీసికట్టుగా ఉంది.



మాయావతి దగ్గర ఉన్న లక్షణం ఒక్కటే. అనేక సార్లు రాజీ పడ్డారు. అప్పటికప్పుడు తీసుకున్న నిర్ణయాలు పార్టీని ఇబ్బందుల్లోకి నెట్టాయంటు న్నారు. ప్రధాన ప్రత్యర్థి సమాజ్ వాదీ పార్టీతో కూడా మాయావతి గత లోక్ సభ ఎన్నికల వేళ అంట కాగడం పార్టీ క్యాడర్ జీర్ణించుకో లేకపోయింది. దీంతో ఫలితాలు అనుకూలించకపోగా సమాజ్ వాదీ పార్టీ కంటే మాయావతి పార్టీయే ఎక్కువగా దెబ్బతినింది. 65 ఏళ్ల వయసులో పార్టీని ముందుకు నడిపించడం మాయావతికి కష్టసాధ్యమే. ఇప్పుడు జనరేషన్ మారింది. కేవలం దళిత ఓటు బ్యాం కు పైనే ఆధారపడి రాజ కీయాలు చేయడం మైనస్. దళితుల్లో కూడా ఇప్పుడిప్పుడే మాయావతిని వదిలి కాంగ్రెస్ వైపు చూస్తుండటం ఆందోళన కల్గించే అంశమే. ఇప్పటికే వచ్చే ఎన్నికల్లో ఒంటరిగా పోటీ చేస్తామని మాయావతి ప్రకటించారు. మరి మాయావతి వచ్చే ఎన్నికల్లో గెలుపు సంగతి పక్క న పెడితే కనీస స్థానాలు దక్కించు కుం టారా? అన్నది కూడా అనుమామే.

# రాజ్యాంగ సంక్షోభం దిశగా ఏపీ

**విజయవాడ, జనవరి 23 (ప్రజాపాలన) :** ఆంధ్రప్రదేశ్‌లో రాజ్యాంగసంక్షోభ సూచనలు చాలా స్పష్టంగా కనిపిస్తున్నాయి. ఎన్నికల నిర్వహణకు హైకోర్టు కూడా స్పష్టమైన ఉత్తర్వులు ఇచ్చిన తర్వాత ప్రభుత్వం.. అధికారులు సహకరించడానికి ఏ మాత్రం సిద్ధంగా లేరు. అదే సమయంలో ఎస్ఈసీ తన పని తాను చేసుకుంటూ పోతున్నారు. శనివారం ఉదయం పది గంటలకు ఆయన మొదటి పంచాయతీలకు నోటిఫికేషన్ ప్రకటించారు. దీనికి సంబంధించి ప్రభుత్వం సహకరిస్తుందా లేదా అన్నదానితో ఆయన లెక్కలు చూసుకోవడం లేదు. ఆయన పని ఆయన చేసుకెళ్లిపోతున్నారు. ఇప్పటికే మదటి విడతలో ఏ ఏ పంచాయతీలకు ఎన్నికలకు పెట్టారో ఖరారు చేశారు. అయితే ఎస్ఈసీ షెడ్యూల్ విడుదల చేయకుండా నిలువరించేందుకు ప్రభుత్వం చేయాల్సిందంతా చేస్తోంది. హైకోర్టులో దాఖలు చేసిన స్పెషల్ లీవ్ పిటిషన్‌లో తప్పులు ఉండటంతో రిజిస్ట్రీ వెనక్కిపంపారు. దీంతో హౌస్ మోషన్ పిటిషన్ దాఖలు చేశారు. ప్రభుత్వానికి తోడు ఉద్యోగ సంఘాలు కూడా సుప్రీంకోర్టులో హౌస్ మోషన్ పిటిషన్ దాఖలు చేశాయి. అయితే సుప్రీంకోర్టు వాటిని స్వీకరించడానికి నిరాకరించింది. మామూలు పిటిషన్లుగా సోమవారం విచారణ జరుపుతామని తెలిపింది. ఈ సమాచారంతోనే.. ఎన్నికల నోటిఫికేషన్ ఆపడానికి ఏపీ సర్కార్ ప్రయత్నిస్తోంది. సుప్రీంకోర్టు నిర్ణయం వెలువడేవరకూ.. నోటిఫికేషన్ విడుదల చేయవద్దని ఎస్ఈసీపై ఒత్తిడి తెచ్చేందుకు ప్రభుత్వం ప్రయత్నిస్తోంది. అయితే ఎస్ఈసీ మాత్రం ఇప్పటికే చాలా దూరం వెళ్లిపోయారు. మొదటి సారి ఎన్నికలు వాయిదా పడినప్పుడు.. ఆయన బదిలీ చేయమన్న అధికారుల్ని తక్షణం ఎన్నికల విధుల నుంచి తప్పించాలని మరోసారి డీజీపీ, సీఎస్‌కు లేఖ రాశారు. ఎన్నికల కోడ్ అమల్లోకి వచ్చిన తర్వాత ఎస్ఈసీ ఆదేశాలను ఇరవై నాలుగుగంటల్లో అమలుచేయాల్సి ఉంటుంది. లేకపోతే.. రాజ్యాంగ ధిక్కరణ అవుతుంది. దీంతో అధికారులు కూడా తీవ్ర ఒత్తిడిని ఎదుర్కొంటున్నారు. ఎస్ఈసీ ఎన్నికలునిర్వహించాలన్న పట్టుదలతో ఉంది. ప్రభుత్వం ఎట్టి పరిస్థితుల్లోనూ నిర్వహించకూడదనుకుంటోంది. ఈ రెండింటి మధ్య ఉన్నతాధికారులు.. ఉద్యోగులు నలిగిపోతున్నారు. ప్రభుత్వ పెద్దల నుంచి వస్తున్న సూచనలకు అనుగుణంగా గవర్నర్ వద్దకు.. కోర్టులకు.. మీడియా ముందుకు ఉద్యోగ సంఘాలనేతలు పరుగులు పెడుతున్నారు. ఎన్నికల నిర్వహణకు సహకరిస్తే.. ఎక్కడ పెద్దల ఆగ్రహానికి గురి కావాల్సి వస్తుందోనని ఉన్నతాధికారులు నలిగిపోతున్నారు. ఎన్నికల విషయంలో ఎవరూ వెనక్కి తగ్గకోపవడంతో.. పరిస్థితి తెగేదాకా లాగుతున్నారన్న అభిప్రాయం అంతటా వ్యక్తమవుతోంది.

# రాష్ట్రంలో ప్రజా వ్యతిరేక పాలన : పెద్దరాముడు

**నందవరం జనవరి 23 (ప్రజాపాలన) :** రాష్ట్రంలో ప్రజా వ్యతిరేక పాలన కొనసాగుతున్నట్లు తెలుగుదేశం పార్టీ మాజీ రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు పెద్దరాముడు అన్నారు. శుక్రవారం నందవరంలో స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాలయం ముందు తెలుగుదేశం పార్టీ నాయకుల అక్రమ అరెస్టుపై నిరసన తెలిపారు .ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ .రాష్ట్రంలో ఇటీవల కాలంలో దేవాలయాల ఆస్తుల ధ్వంసం, విగ్రహాల ధ్వంసం వంటి సంఘటనలు జరుగుతున్న వాటిపై తెలుగుదేశం పార్టీ నాయకులు ఖండించడం, అటువంటి ఆలయాలను సందర్శించడం వంటి కార్యక్రమాలు చేస్తే ప్రభుత్వం కక్ష సాధింపు సరే లకు పాల్పడుతున్నట్లు ఆరోపించారు .రాష్ట్రంలో తెలుగు దేశం పార్టీ నాయకులు కళా వెంకట్రావు ,కొల్లు రవీంద్ర, అచ్చం నాయుడు , తదితర నాయకులతో పాటు ఇతర నాయకులను కూడా పోలీసులు అరెస్టు చేయడం దారుణమని తెలిపారు .ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు మాజీ జెడ్పిటిసీ తిమ్మరాజు, ఫక్రుద్దీన్ భాష, విశ్వనాథ్, ఈషా,షరీఫ్ , పూలచింత షరీఫ్, రామాంజనేయులు, మునిస్వామి, తిమ్మప్ప, కృష్ణ, ఈరన్న , భీమేష్, తదితరులు పాల్గొన్నారు.

# 10 లక్షలు దాటిన వ్యాక్సిన్లు...

**న్యూఢిల్లీ, జనవరి 23 (ప్రజాపాలన) :** దేశంలో కరోనా టీకా పంపిణీ ముమ్మరంగా సాగుతోంది. జనవరి 16న వ్యాక్సినేషన్ ప్రారంభం కాగా.. కేవలం ఆరు రోజుల్లోనే 12 లక్షల మందికిపైగా తొలి డోస్ అందజేశారు. ప్రపంచంలో మరే దేశంలోనూ ఇంత వేగంగా ఆరు రోజుల్లోనే 10 లక్షల మందికిపైగా టీకాలు వేయలేదు. ఈ రికార్డును భారత్ సాధించింది. గురువారం రాత్రి వరకు 10.4 లక్షల మందికి టీకా వేసినట్టు ప్రకటించిన కేంద్ర ఆరోగ్య శాఖ.. శుక్రవారం సాయంత్రానికి 1.3 మిలియన్లు (12.7 లక్షల) మంది తొలి డోస్ తీసుకున్నట్టు తెలిపింది.అమెరికాలో డిసెంబరు 14న వ్యాక్సినేషన్ ప్రారంభించిన తర్వాత 10 మిలియన్ల మందికి టీకా వేయడానికి 10 రోజులు పట్టింది. ఇక, బ్రిటన్‌లో డిసెంబరు 8న ప్రారంభించగా.. తొలివారంలో కేవలం 130,000 మందికి టీకా ఇచ్చారు. డిసెంబరు 26 నాటికి 10 లక్షల మందికి టీకా వేశారు. ఇదిలా ఉండగా జనవరి 20 నాటికి చైనాలో 15 మిలియన్ల మందికి టీకా ఇచ్చినట్టు ప్రకటించినా, దీనిపై వివరాలను మాత్రం అందుబాటులో లేవు. అయితే, నవంబరు నాటికే చైనాలో 10 లక్షల మందికి టీకా అందజేసినట్టు నేచుర్ జర్నల్ తెలిపింది ప్రపంచవ్యాప్తంగా దాదాపు 57 మిలియన్ల టీకా డోస్‌లను అందజేశారు. ఇందులో అమెరికా 17.5 మిలియన్లతో




మొదటి స్థానంలో ఉంది. తర్వాత చైనా (15 మిలియన్లు), బ్రిటన్ (5.4 మిలియన్లు), ఇజ్రాయెల్ (3.3 మిలియన్లు), యూఏఈ (2.3 మిలియన్లు), జర్మనీ (1.4 మిలియన్లు), ఇటలీ (1.3 మిలియన్లు), టర్కీ (1.1 మిలియన్లు), స్పెయిన్ (1.1 మిలియన్లు) ఉన్నాయి. వీటి తర్వాత 10 స్థానంలో భారత్ ఉంది.అయితే, మిగతా దేశాల కంటే భారత్ టీకా పంపిణీ ఆలస్యంగా ప్రారంభించింది. చైనా తప్ప మిగతా దేశాల కంటే భారత్‌లో టీకా పంపిణీ సుదీర్ఘకాలం కొనసాగనుంది. ఎందుకంటే అధిక జనాభాయే దీనికి కారణం. పది మిలియన్ డోస్‌లను అందజేయగా.. దేశంలోని ప్రతి 100 మందికి 0.08 శాతం మాత్రమే టీకా అందింది. ఈ విషయంలో ఇజ్రాయేల్ అన్ని దేశాల కంటే ముందుంది. ప్రతి 100 మందిలో 38 మందికి టీకా అందజేశారు. యూఏఈలో ప్రతి 100 మందికి 22.7, బహ్రెయిన్ 8.5, బ్రిటన్ 8, అమెరికా 5.3 మందికి వేశారు.

# విద్యార్థుల భవిష్యత్తుతో ఆటలొద్దు : ట్విట్టర్‌లో టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్

**అమరావతి జనవరి 23, (ప్రజాపాలన) :** విద్యార్థుల భవిష్యత్తుతో ఆటలొద్దు జగన్ రెడ్డి. విద్యార్థి లోకం తిరగబడితే నువ్వు తాడేపల్లి కోట నుండి బయటకు అడుగు పెట్టలేవు. ఎన్టీఆర్ విదేశీ విద్య పథకాన్ని నిర్వీర్యం చేసారు. ఇప్పుడు ఏకంగా ప్రైవేట్ కాలేజీల్లో చదివే వీ జీ విద్యార్థులకు ఫీ జు రీయింబర్స్మెంట్ పథకాన్ని రద్దు చేస్తూ జీఓ 77 తీసుకొచ్చారని టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ అన్నారు.

విద్యార్థుల భవిష్యత్తుని అంధకారంలోకి నెట్టేస్తున్న జీఓ77 ని రద్దు చెయ్యమని డిమాండ్ చేస్తూ నిరసన తెలిపితే టిఎన్ఎస్ఎఫ్ నాయకుల పై అక్రమ కేసులు బనాయించి అరెస్ట్ చెయ్యడం దుర్మార్గపు చర్య. అక్రమ కేసులు వెంటనే ఉపసంహరించుకొని,జీఓ77 ని రద్దు చెయ్యాలి. ఎన్టీఆర్ విదేశీ విద్య పథకాన్ని పునరుద్ధరించాలని అయన డిమాండ్ చేసారు.

# ఆకట్టుకుంటున్న అక్వేరియం



**తిరుపతి, జనవరి 23, (ప్రజాపాలన) :** తిరుపతి నగరంలోని ఇళ్లు, కార్యాలయాల్లో ఇటీవలకాలంలో పెద్దఎత్తున రంగుచేపలను పెంచుతున్నారు. రంగుచేపలు అక్వేరియంలో తిరుగుతూ ఉంటే సాగరంలో కనిపించే దశ్యాలన్నీ కనులముందే కదలాడుతున్నట్లు ఉంటోందంటూ సంబరపడుతున్నారు. అందుకే ప్రజలు రంగుచేపల పెంపకంపై ఆసక్తి కనబరుస్తున్నారు. వీటి ధరలు కూడా అందరికీ అందుబాటులోనే ఉంటున్నాయి. పాఠశాలల్లో, ఇళ్లల్లో, కార్యాలయాల్లో రంగుచేపలను ఎక్కువగా పెంచుతున్నారు. ముఖ్యంగా చిన్నారులు వీటిని ఎంతో ఇష్టంగా పెంచుతున్నారు. ఆరెంజ్ గోల్డ్‌ఫిష్, బ్లాక్‌గోల్డ్, వ్కెట్స్‌గోల్డ్, బ్లాక్ మాలీస్, ఆరెంజ్ మాలీస్, గప్పీలు, సింగపూర్ గప్పీలు, టైగర్‌లు, లక్కీఫిష్‌లు, స్మైల్‌ఫిష్‌లు, సీల్‌ఫిష్, ఫైటర్స్, డస్ట్‌ఫిష్ వంటి ఎన్నో రకాలైన రంగుచేపలు అందుబాటులో ఉన్నాయి. బౌల్(కుండ) అక్వేరియం రూ.150కి విక్రయిస్తున్నారు. అక్కడి నుంచి తమ ఆర్థిక పరిస్థితిని బట్టి ఎన్ని అడుగుల అక్వేరియంలు కావాలన్నా వ్యాపారులు వాటిని తయారుచేసి విక్రయిస్తున్నారు. అలంకరణకు రంగు రాళ్లు, వివిధ రకాలైన బొమ్మలు, దాని లోపల చిన్నపాటి ట్యూబ్‌లైట్‌ను కూడా అమరుస్తుండటంతో లైటువెలుగులో మీనాలు మరింత ఉత్సాహంగా కదలాడుతున్నాయి. తాబేళ్లను కూడా ఉత్సాహంగా కొనుగోలు చేస్తుండటంతో గార్డెన్స్‌లో వీటి విక్రయం కూడా పెరుగుతోంది. నీటిలో బ్యాక్టీరియాను నిరోధించేందుకు పచ్చ, నీలి రంగులతో కూడిన లిక్విడ్‌లను ఉపయోగిస్తున్నారు. ఒత్తిడిలో ఉన్న సమయంలో కాసేపు రంగుచేపలను తదేకంగా చూడడం వల్ల ఉపశమనం కలుగుతుందనేది శాస్త్రీయంగా కూడా రుజువు కావడంతో ఆసుపత్రులు, కార్యాలయాల్లో రంగుచేపల తొట్టెలు ఉంచుతున్నారు. జత చేపలు రూ.30 నుంచి ప్రారంభమవుతున్నాయి. రూ.3 వేల ఖరీదు చేసే చేపలను కూడా విక్రయిస్తున్నారు. ఇటీవల తిరుపతి నగరంలో లవ్‌బర్డ్స్‌కూ విశేష ఆదరణ పెరిగింది. పావురాలు, రంగురంగుల పక్షులు, వాటి గూళ్లను ఎక్కువగా కొనుగోలు చేస్తున్నారు. పావురాల జంట రూ. 400 నుంచి 2 వేల వరకు అమ్ముడవుతోంది. అలాగే కుందేళ్లు, ఇతర పక్షుల వెల రూ 300 నుంచి 3 వేల వరకు ఉంటోంది. తిరుపతి నగరంలోని బాలాజీ కాలనీ సర్కిల్, మహతి ఆడిటోరియం ఎదురుగా అక్వేరియంలు, లవ్స్‌బర్డ్స్, కుందేలు విక్రయ కేంద్రాలు ఉన్నాయి. లవ్‌బర్డ్స్, పావురాల వినియోగం కూడా ఇటీవల కాలంలో బాగా పెరిగింది.అక్వేరియం ముందు కూర్చుని రంగురంగుల చేపల కదలికలను చూస్తుంటే రంగుల ప్రపంచంలో ఉన్నట్లు భావన కలుగుతోంది. ఎంతో మానసిక ప్రశాంతత చేకూరుతుంది. చిన్నపిల్లల నుంచి నేటి యువత వరకు చాలా మంది ఇళ్లలో చిన్నపాటి అక్వేరియాలను కొనుగోలు చేస్తున్నారు. చిన్న చేప పిల్లల నుంచి పెద్ద చేపల వరకు అన్నీ తిరుపతిలోనే దొరుకుతున్నాయి. ఒకప్పుడు చెన్నై, హైదరాబాద్ లాంటి ప్రాంతాల్లో దొరికేవి. ఇప్పుడు తిరుపతిలోనే చేపపిల్లలకు కావాల్సిన మేత, ఇతరత్రా లిక్విడ్స్ అన్నీ లభ్యమవుతున్నాయి.

## జవహర్లాల్ సాంకేతిక విశ్వవిద్యాలయం అనంతపురము వి.సిగా బాధ్యతలు స్వీకరించిన ప్రొ.జింకా రంగ జనార్ధన



అనంతపురం, జనవరి 23, (ప్రజాపాలన) : ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోనే అతి పెద్ద విశ్వవిద్యాలయం జవహర్లాల్ సాంకేతిక విశ్వవిద్యాలయం అనంతపురం, ఐదవ ఉపకులపతి గా ప్రొఫెస్సర్ జింక రంగ జనార్ధన శనివారం పదకొండు గంటలకు బాధ్యతలు స్వీకరించారు , ఎంతో ఘన చరిత్ర అలాగే అన్ని రకాల వెనుకబడ్డ చదువుల నిలయంగా పేరొందిన ప్రదేశాల్లో అనంతపురం జిల్లా మొదటిది.. ఈ విశ్వవిద్యాలయానికి ఈ ప్రాంతానికి చెందిన వ్యక్తి ఎంతో అనుభవం ఉన్న ప్రొఫెస్సర్ జింక రంగ జనార్ధన గారిని ఉపకులపతిగా నియమించడమైనది. ప్రొఫెస్సర్ జింక రంగ జనార్ధన్ గారు తాడిపత్రి నగరంలో పుట్టి తన విద్యాభ్యాసం అంతా అనంతపురం నగరంలోనే బి. టెక్ మరియు పి హెచ్ డి జె ఎన్ టి యు , పోస్ట్ డాక్టరేటు సౌత్ కొరియా లో చేసారు. 1992 లో అనంతపురం ఇంజినీరింగ్ కళాశాలలో అసిస్టెంట్ ప్రొఫెస్సర్ గా చేరి ప్రొఫెస్సర్, హెడ్, బోర్డు ఆఫ్ స్టడీస్ చైర్మన్, ప్రిన్సిపాల్ , కంట్రోలర్ ఆఫ్ ఎక్సమినేషన్ మరియు ఆంధ్ర ప్రదేశ్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ సభ్యులుగా ఉన్నారు. తన అపార అనుభవానికి ప్రభుత్వం తగిన గుర్తింపు ఇచ్చింది. విశ్వవిద్యాలయం ఉపకులపతిగా వెనుకబడ్డ తరగతులకు చెందిన ప్రొ జింక రంగ జనార్ధన్ గారిని నియమించడం సర్వత్రా హర్షం వ్యక్తం చేస్తున్నారు. అంబెడ్కర్ రాజనీతి మూవ్మెంట్ సెంట్రల్ కమిటీ సభ్యులు డాక్టర్ ముచ్చుకోట సురేష్ బాబు, రాష్ట్ర ఎస్సి ఎస్టీ గజిటెడ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి ఇంజినీర్ రవి శంకర్, రెసిడెన్షియల్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి వైష్ణవ శ్రీనాథ్, కోశాధికారి బాయినేని నాగేంద్ర ప్రసాద్, దామోదర్ ఉపాధ్యక్షులు వి సురేష్ కుమార్ అలాగే రెసిడెన్షియల్ వెల్ఫేర్ అసోసియేషన్ గౌరవ అధ్యక్షులు లయన్ యం. విరూపాక్ష రెడ్డి, ఇంజినీర్ తాడికొండ సత్యనారాయణ, కోశాధికారి చాంద్ బాషా తదితరులు అభినందనలు తెలిపారు.

# అందరి చూపు.. హైకోర్టు వైపు



**విజయవాడ, జనవరి 23, (ప్రజాపాలన) :** రాజకీయ పార్టీ అన్న తరువాత ఎన్నో ఆలోచనలు ఆశలు ఉంటాయి. అలాగే అంచనాలు కూడా చాలానే ఉంటాయి. మంచికో చెడుకో ఒక విధానం అనుకున్నాక ముందుకు పోవడమే రాజకీయ పార్టీల తీరుగా ఉంటుంది. వైసీపీ పెద్దల విషయానికి వస్తే ఎన్నికల వేళ చెప్పలేదు కానీ అధికారంలోకి వచ్చాక మాత్రం అమరావతి రాజధాని మీద శీత కన్ను వేశారు. మెల్లగా ఆరు నెలల తరువాత మూడు రాజధానులు అంటూ నిండు అసెంబ్లీలో ముఖ్యమంత్రి హోదాలో జగన్ అతి పెద్ద బాంబు పేల్చారు. ఆ ప్రకంపనలతోనే 2020 ఏడాది అంతా అలా సాగిపోయింది.ఇక ఈ మధ్యన చాలా రాజకీయ పరిణామాలు జరిగాయి. ఇక న్యాయ వ్యవస్థను కూడా ఒక దశలో లాగారు. ఏది ఎలా ఉన్నా అన్నీ మారాయి. మారుతున్నాయి.దాంతో తమకు తగిన న్యాయం దక్కుతుందని వైసీపీ నేతలలో నిండు అయిన ధీమా ఇపుడు కనిపిస్తోంది. జగన్ కి అత్యంత సన్నిహితుడు, ప్రభుత్వ సలహాదారు అయిన సజ్జల రామకృష్ణారెడ్డి మాటల్లో అయితే మరో నాలుగు నెలలలో విశాఖకు పరిపాలనా రాజధాని తరలివెళ్లడం ఖాయమని చెప్పేశారు. అంతా చట్టబద్ధంగానే జరుగుతుంది అంటూ ఆయన అనడం కొస మెరుపుగా చూడాలి.మూడు రాజధానుల మీద ఇపుడు హై కోర్టులో వివాదం నడుస్తోంది. విచారణ కీలకదశలో ఉండగానే ప్రధాన న్యాయమూర్తి మహేశ్వరి బదిలీ మీద వెళ్లారు. ఇపుడు కొత్త ప్రధాన న్యాయ మూర్తిగా గోస్వామి వచ్చారు. ఆయన చేపట్టాల్సిన కీలకమైన కేసులలో అతి ముఖ్యమైనది మూడు రాజధానుల కేసు కూడా ఉంది. మరి దీని విచారణ మొదటి నుంచి జరుగుతుందా లేక గత విచారణను కొనసాగిస్తారా అన్నది చూడాలి.

ఏది ఏమైనా నాలుగు నెలలలో ఈ కేసులో తీర్పు వెలువడే అవకాశం ఉంది. వైసీపీ నేతలు అయితే తమ మూడు రాజ ధానుల వాదనకు న్యాయం జరుగు తుంది అని గట్టి వైసీపీవిశ్వాసంతో ఉన్నారు మరి. ఇప్పటిదాకా చూసు కుంటే అనేక కేసులలో అధికార పార్టీకి న్యాయస్థానాల్లో ఎదురు దెబ్బలు తగిలేవి. అయితే నిమ్మగడ్డ రమేష్ కుమార్ స్థానిక ఎన్నికల నోటిఫికేషన్ వ్యవహారంలో మాత్రం తొలిసారిగా ప్రభుత్వ వాదనకు బలం చేకూరేలా సింగిల్ జడ్జి తీర్పు ఇచ్చారు. దీంతో విపక్షాలకు మరీ ముఖ్యంగా టీడీపీకి దిమ్మతిరిగినట్లు అయింది. వైసీపీ సర్కార్‌కి గత ఏడాది నుంచి ఇబ్బందిగా ఉన్న కొన్ని కేసులలో కీలకమైన తీర్పులు ఈ ఏడాది రానున్నాయి. అయితే ఇదే ఊపులో న్యాయం తప్పకుండా తమకు లభిస్తుందని వైసీపీ పెద్దలు నమ్మకంగా ఉన్నారు. అదే కనుక జరిగితే మాత్రం టీడీపీకి పెద్ద చిక్కు లే ఎదురవుతాయి అంటున్నారు. ఏది ఏమైనా రోజులన్నీ ఒక్కలా ఉండవు. క్యాలండర్ కూడా మారింది. మరి టీడీపీ కూడా కొత్త ముచ్చట్లు మరెన్నోచవిచూడాల్సి ఉంటుందేమో.

# మలుపులు తిరుగుతున్న జమ్మలమడుగు పంచాయితీ

**కడప, జనవరి 23, (ప్రజాపాలన) :** జమ్మలమడుగు వైసీపీ పంచాయితీ ఆసక్తికర మలుపు తిరుగుతుంది. కడప జిల్లా జమ్మలమడుగులో ఒకప్పుడు రామసుబ్బారెడ్డి, ఆదినారాయణరెడ్డిల మధ్య ఉద్రిక్త రాజకీయాలు నడిచేవి. ఇద్దరూ మాజీ మంత్రులే. మారిన రాజకీయ పరిణామాలతో ఎవరి దారి వారు చూసుకున్నారు. ఇప్పుడు జమ్మలమడుగు పంచాయితీ ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి, మాజీ మంత్రి రామసుబ్బారెడ్డి మధ్య నడుస్తున్నాయి. వీరిద్దరి మధ్య మరో గ్రూప్ ఎంటరవ్వడం అప్పట్లో జరిగింది. ఈ ట్రయాంగిల్ ఆధిపత్య పోరు ఇప్పుడు కొత్త టర్న తీసుకుందట. వైసీపీ ట్రయాంగిల్ ఆధిపత్య పోరుపై గతంలో పార్టీ పెద్దల దగ్గర పలు పంచాయితీలు జరిగాయి. కానీ ఎప్పటికప్పుడు సమస్యలు సమసినట్టు కనిపించినా అవి తాజాగానే ఉంటున్నాయి. ఇప్పుడు ఇంకో మలుపు తీసుకోవడం మరింత ఆసక్తిగా మారింది. ఎమ్మెల్యే వైరి వర్గం కొత్త నేతతో జత కలిసిందా అన్న చర్చ నడుస్తుంది. మొన్నటి ఎన్నికల్లో సీనియర్లను కాదని.. సుధీర్‌రెడ్డికి టికెట్ ఇవ్వడంతో స్థానిక వైసీపీ నేతలంతా ఆయన గెలుపుకోసం కలిసి పనిచేశారు. మొదట్లో కొంచెం అటుఇటుగా ఉన్నా తర్వాత అంతా సర్దుకున్నారు. సీన్ కట్ చేస్తే.. అసలు కథ ప్రారంభం కావడానికి ఎంతో టైమ్ పట్టలేదు. కష్టపడిన పనిచేసిన వారికి గుర్తింపు ఇవ్వడం లేదని ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డిపై గుర్రుగా ఉంది పార్టీలోని ఓ వర్గం. ఇలాంటి వారంతా కలిసి పార్టీలో కొత్త గ్రూప్ పెట్టుకున్నారు.నియోజకవర్గంలోని ప్రతి మండలంలోనూ ఒక వర్గం తయారైంది. ఆ మధ్య ఎమ్మెల్యే సమీప బంధువొకరు వ్యతిరేక వర్గాన్ని చేరదీయడంతో..అది తెలిసిన సుధీర్‌రెడ్డి పోలీసుల సాయంతో వారిని నిర్బంధించారు. దీంతో మరింతగా బుసలు కొడుతోంది స్వపక్షంలోని వైరివర్గం. మాజీ మంత్రి రామసుబ్బారెడ్డితో ఎమ్మెల్యేకు మొదటి నుంచి పడటం లేదు. వీరి మధ్య సయోధ్యకు పార్టీ పెద్దలు పలుమార్లు ప్రయత్నించినా సక్సెస్ కాలేదు. ఇంతలో ఆసక్తికర పరిణామాలు చోటు చేసుకున్నాయి. ఇటీవల ఓ వివాహ వేడుకలో రామసుబ్బారెడ్డి చెంతకు చేరింది ఎమ్మెల్యే వ్యతిరేకవర్గం. ఈ కలయికను చూసినవాళ్లకు ఆశ్చర్యవేస్తే.. జమ్మలమడుగు వైసీపీ రాజకీయం మరో మలుపు తిరుగుతుందా అన్న ఊహాగానాలు నడిచాయి. రామసుబ్బారెడ్డిని కలిసిన ఎమ్మెల్యే వ్యతిరేకవర్గం తమ గోడునంతా వెళ్లబోసుకుందట. ఆయన కూడా అంతా విన్న తర్వాత పార్టీ పెద్దల చెవిలో వేశారట. ఇక్కడి బాగానే ఉన్నా.. వ్యతిరేకవర్గాన్ని బుజ్జగించే బాధ్యత మాజీ మంత్రిపైనే పెట్టారట. దీంతో అధిష్ఠానం ఎత్తుగడ ఏంటా అని అంతా చెవులు కొరుక్కుంటున్నారు. రామసుబ్బారెడ్డి ఈ సమస్యను తీరుస్తారా లేక ఇంకో నేత దగ్గరకు ఈ పంచాయితీ వెళ్తుందా అన్నది అర్థం కావడం లేదు. ప్రస్తుతం అందరి దృష్టీ రామసుబ్బారెడ్డిపైనే ఉందట. సమస్య ఎలా తీరుస్తారు ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి దగ్గరకు సందేశం ఏదైనా పంపుతారా? అలా వచ్చిన సందేశంపై ఎమ్మెల్యే రియాక్షన్ ఎలా ఉంటుంది వైరి వర్గాలు కలిసి పనిచేసే పరిస్థితులు జమ్మలమడుగులో ఉన్నాయా అన్నది ఆసక్తి రేపుతుంది.

# ట్రెండ్ మార్చిన కమలం


**విజయవాడ, జనవరి 23, (ప్రజాపాలన) :** పార్టీ బలోపేతానికి ఏపీ బిజెపి కొత్త ఎత్తులు వేస్తోంది. నేతలను చేర్చుకునేందుకు విశ్వ ప్రయత్నాలు చేస్తుంది..చేరికల విషయంలో బిజెపి నేతల మాటలు కోటలు దాటినా?ఇతర నేతలు మాత్రం సొంత పార్టీ గడప కూడా దాటడం లేదు. సోము వీర్రాజు సారథిగా వచ్చిన తరువాత పార్టీలో చెప్పుకోదగ్గ చేరికే లేదు. దీంతో కొత్త వ్యూహానికి తెరలేపిందట కమల దళం.ఏపీలో బలోపేతం కోసం బీజేపీ చాలా ప్రయత్నాలు చేస్తోంది. జిల్లాల వారీగా ప్రత్యర్థి పార్టీల నేతలతో మంతనాలు జరుపుతోంది. అందరి చూపూ ఇప్పుడు బీజేపీవైపే అని ప్రకటించిన రాష్ట్రపార్టీ చీఫ్ సోము వీర్రాజు తన వంతుగా చేరికలకు ప్రయత్నం చేస్తున్నారు. తాము అంగీకరిస్తే చాలు.. కాషాయ కండువా కప్పుకోవడానికి చాలా మంది సిద్ధంగా ఉన్నారు అని నిన్న మొన్నటి వరకు కమలనాథులు చెప్పుకొచ్చారు. అయితే ఈ పరిస్థితి అంత ఆశాజన కంగా లేదన్నది వారికీ అర్థమైందట. రహస్య భేటీలు.. నేరుగా సంప్రదిం పులు జరుపుతున్నా.. అనుకున్న స్థాయిలో కాదు కదా.. కనీసస్థాయిలో కూడా బీజేపీలోకి చేరికలు లేవు. అత్యంత బలంగా ఉన్న వైసీపీని వీడి రావడానికి కార్యకర్తలు కూడా సిద్ధంగా లేరట. అందుకే టీడీపీపై దృష్టి పెట్టిన బీజేపీ నాయకులు.. తెలుగుదేశం మాజీ మంత్రులు, మాజీ ఎమ్మెల్యేలను చేర్చుకోవడానికి ప్రయత్నిస్తున్నారు. అయితే ఆ మేరకు ఫలితం మాత్రం కనిపించడం లేదట. దీంతో ట్రెండ్ మార్చేసిందట ఏపీ బీజేపీ.ఆదినారాయణ రెడ్డి, రావెల కిషోర్ బాబు, వరదాపురం సూరి వంటి వారు ఎప్పుడో బీజేపీలో చేరారు. ముగ్గురు టీడీపీ రాజ్యసభ సభ్యులు కూడా చాన్నాళ్ల క్రితమే కాషాయ కండువా కప్పుకొన్నారు. ఆ తరువాత ఎన్ని ప్రయత్నాలు జరిగినా ఆకర్ష్ మంత్రం పెద్దగా వర్కవుట్ కాలేదు. బీజేపీలో చేరితే అభయం అంటూ కొత్త ప్రచారం మొదలు పెట్టారట కమలనాథులు. అధికారపార్టీ వైసీపీ నుంచి, ప్రభుత్వం నుంచి వేధింపులు ఉన్న వారిని చేర్చుకుంటాం అని చర్చలు మొదలు పెడుతున్నారట. ఆ విధంగా ఇబ్బంది పడుతున్న టీడీపీ నేతలకు గాలం వేస్తున్నట్టు సమాచారం.వైజాగ్‌లో జరిగిన కోర్ కమిటీ మీటింగ్‌లో పార్టీలో చేరికలపై విస్తృత చర్చ జరిగిందట. కేసులు, రాజకీయ దాడులు, ఆర్థిక మూలాలు దెబ్బకొట్టే వ్యవహారాలతో సతమతం అవుతున్న తెలుగుదేశం నాయకులను టచ్ చేయాలని నిర్ణయం తీసుకున్నారట. బీజేపీలో చేరితే వారిని వైసీపీ పట్టించుకోదని.. ఇబ్బంది పెట్టబోదని మాట ఇస్తున్నట్టు సమాచారం. కడప, అనంతపురం జిల్లాలలో గతంలో టీడీపీని వీడి బీజేపీలో చేరిన నేతలు కూడా కేసులు, వేధింపుల భయంతోనే పార్టీ మారారు అన్నది ఎప్పటి నుంచో ఉన్న చర్చ. వారు తమ పార్టీలో చేరడం వల్ల ఎటువంటి ఇబ్బంది లేకుండా ఉన్నారని ఉదహరిస్తూ.. కొత్త రాజకీయానికి తెరతీస్తున్నారట. ఈ ఆకర్షణ అస్త్రం ఎంతవరకు ఫలిస్తుందో చూడాలి.

# పంతం... నీదా... నాదా

**విజయవాడ, జనవరి 23, (ప్రజాపాలన) :** ఏపీ ముఖ్యమంత్రి జగన్ స్థానిక సంస్థల ఎన్నికలకు భయపడుతున్నారా? న్యాయస్థానాలు తీర్పులను కూడా లెక్క చేయకుండా ఎన్నికలను ఎందుకు వద్దంటున్నారు. గెలవలేమని భయమా? నిమ్మగడ్డ రమేష్ కుమార్ ఆ పదవిలో ఉన్న సమయంలో ఎన్నికలకు వెళ్లకూడదనా? ఇదే ఇప్పుడు రాష్ట్ర వ్యాప్తంగా చర్చనీయాంశమైంది. స్థానిక సంస్థల ఎన్నికల ప్రక్రియను ప్రభుత్వ సహకారంతోనే ఎన్నికల కమిషన్ ఆ ప్రక్రియను పూర్తి చేయాల్సి ఉంది.నిజానికి ఇప్పుడున్న పరిస్థితుల్లో జగన్ పార్టీకి గెలుపు పై ఎటువంటి భయం లేదు. ఎందుకంటే కరోనా సమయంలోనూ, రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బాగా లేకపోయినా జగన్ సంక్షేమ పథకాలను ఏమాత్రం ఆపలేదు. అమ్మఒడి, రైతు భరోసా, ఇళ్ల స్థలాల వంటి పథకాలను లబ్దిదారులకు చేర్చగలిగారు. గత ఇరవై నెలల్లో 63 వేల కోట్ల రూపాయల నిధులను జగన్ కేవలం సంక్షేమ కార్యక్రమాలకే వెచ్చించారు. ఇది జగన్ కు పూర్తిగా అనుకూల అంశమే. మరోవైపు పార్టీ అధికారంలో ఉంది.సహజంగా స్థానిక సంస్థల ఎన్నికల్లో అధికార పార్టీకే ఫలితాలు అనుకూలంగా ఉంటాయి. కర్ణాటకలోనూ అధికార బీజేపీకే అనుకూలంగా ఫలితాలొచ్చాయి. అయితే జగన్ భయపడి ఎన్నికలకు వెనక్కు తగ్గడం లేదంటున్నారు. కేవలం నిమ్మగడ్డ రమేష్ కుమార్ పైన పంతంతోనే ఎన్నికలకు వెళ్లేందుకు ఇష్టపడటం లేదు. టీడీపీ ఏజెంట్ గా వ్యవహరిస్తున్నారన్న భావన బలంగా ఉంది. ఆయనను ఆర్డినెన్స్ ద్వారా పదవి నుంచి తొలగించినా న్యాయస్థానాలతో పదవిని దక్కించుకోవడం జగన్ జీర్ణించుకోలేక పోతున్నారు. అందుకే జగన్ ఎన్నికలను ఈ సమయంలో వ్యతిరేకిస్తున్నారు.న్యాయస్థానాలు రాష్ట్ర ఎన్నికల కమిషన్ కు అనుకూలంగా తీర్పు చెప్పాయి. రేపు సుప్రీంకోర్టులో జగన్ కు అనుకూలంగా తీర్పు వస్తుందని చెప్పలేం. గతంలో కర్ణాటక స్థానిక సంస్థల ఎన్నికల విషయంలో సుప్రీంకోర్టు హైకోర్టు తీర్పుకే కట్టుబడి ఉండాలని పేర్కొంది. దీంతో ఏపీ ప్రభుత్వానికి సుప్రీంకోర్టులో కూడా అనుకూలంగా వస్తుందని చెప్పలేం. దీంతో ఏపీ లో స్థానికసంస్థల ప్రక్రియ జరిగే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయన్నది న్యాయ నిపుణుల అంచనా. అయితే సుప్రీంకోర్టు తీర్పు అనుకూలంగా రాకపోతే జగన్ ఏం చేస్తారన్నది ఆసక్తికరంగా మారింది.

# సెల్ఫ్ గోల్ చేసుకుంటున్న కొడాలి

**విజయవాడ, జనవరి 23, (ప్రజాపాలన) :** మంత్రి కొడాలి నాని ప్రత్యర్థులపై విరుచుకుపడితే పవర్‌ఫుల్ డైలాగ్‌లు పేలతాయ్. లేటెస్ట్ ఎపిసోడ్‌లో అదే జరిగిందట. దీంతో మంత్రి వైఖరిపై వైసీపీ వర్గాల్లో చర్చ మొదలైందట. దూకుడుగా మంత్రి చేసిన వ్యాఖ్యలను టీడీపీ మాజీ మంత్రి చక్కగా వినియోగించుకున్నారట.. దీనిపై ఇప్పుడు వైసీపీ వర్గాల్లో ఆసక్తికర చర్చ నడుస్తుంది. మంత్రి కొడాలి నాని..మాజీ మంత్రి దేవినేని ఉమా మహేశ్వరరావు మధ్య ఎప్పటి నుంచో రాజకీయ వైరం ఉంది. టీడీపీలో ఉన్నప్పటి నుంచి ఇద్దరి మధ్య పడేది కాదు. ఇప్పుడు చెరో పార్టీలో ఉండటంతో పచ్చగడ్డి వేస్తే భగ్గుమంటోంది. ఇటీవల గొల్లపూడి ఎపిసోడ్‌తో ఈ గొడవ మరింత ముదురి పాకాన పడింది. దేవినేని ఉమా ఒక్కసారిగా లైమ్‌లైట్‌లోకి వచ్చారు. ఒక్కసారిగా రాజకీయం తన చుట్టూ తిరిగేలా చేసుకున్నారు. నాని దూకుడుగా చేసిన వ్యాఖ్యలే ఈ వివాదానికి కారణమయ్యాయి.ఇదే అంశాన్ని కొనసాగిస్తూ మరుసటిరోజు దీక్షకు దిగారు మాజీ మంత్రి. దీంతో రెండు



రోజులపాటు ఉమాపై మీడియా అటెన్షన్ పడింది. వాస్తవానికి గొల్లపూడి కార్యక్రమానికి టీడీపీ నేతలు హైప్ తీసుకురాలేకపోయారనే అభిప్రాయం వైసీపీలోనే ఉంది. వాస్తవానికి టీడీపీనేతల్లో కూడా దీక్ష పై పెద్దగా వ్యూహాలు.. ఎత్తుగడలు లేవట. కాకపోతే సీఎం జగన్‌ను తిడితే ఇంటికొచ్చి కొడతానన్న మంత్రి కొడాలి నాని వ్యాఖ్యలే ఈ స్థాయిలో రచ్చకు దారితీసిందని అనుకుంటున్నారు. దేవినేని ఉమాను ముందే హౌస్ అరెస్ట్ చేసి ఉంటే ఇంత హంగామా జరిగేది కాదనే టాక్ కూడా నడుస్తోంది.ఇక గొల్లపూడి ఎపిసోడ్‌లో మరో అంశం కూడా వైసీపీ వర్గాల్లో చర్చకు దారితీస్తోంది. ఆ ప్రాంతా నికి గన్నవరం ఎమ్మెల్యే వల్లభనేని వంశీ, ఎంపీ నందిగం సురేష్, ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాద్ రావడంతో ఇంకాస్త వేడి పెరిగింది. వైసీపీ నేతలు అక్కడికి వెళ్లకుండా ఉండి ఉంటే ఉమా చేపట్టిన కార్య క్రమానికి అంతా ప్రచారం వచ్చేది కాదని అధికారపార్టీ వర్గాలు చెవులు కొరుక్కుంటున్నాయట. ఇప్పటికే వైసీపీలో కొంతమంది మంత్రి నాని వెనక పెదవి విరవటం ప్రారంభించారట. అనవసరం గా మాట్లాడటం ఎందుకు? చేతు లారా ప్రత్యర్థికి అవకాశం ఇవ్వడం ఎందుకు అని చర్చించుకుంటున్నారట.

# సినిమాస్కోప్

## సమంత వర్సెస్ దీపిక.. తీవ్రవాదులయ్యారు!!



తీవ్రవాదం.. దేశభక్తి.. గూఢచర్యం నేపథ్యంలో సినిమాలు ఎన్ని వచ్చినా మెజారిటీ భాగం బ్లాక్ బస్టర్ విజయం సాధించాయి. ఇప్పుడు అదే తీవ్రవాదం నేపథ్యంలో వచ్చిన వెబ్ సిరీస్‌లు అంతకుమించి సంచలనం సృష్టిస్తున్నారు. తెలుగు కుర్రాళ్లు రాజ్ అండ్ డీకే రూపొందించిన ఫ్యామిలీమ్యాన్ సీజన్ 1 చక్కని విజువలైజేషన్ స్టోరీతో అందరి దృష్టిని ఆకర్షించింది. తొలి సీజన్ బ్లాక్ బస్టర్ అవ్వడంతో సీజన్ 2పైనా భారీ అంచనాలు నెలకొన్నాయి. ఈ సీజన్ లో టాలీవుడ్ స్టార్ హీరోయిన్ సమంత చేరడంతో తెలుగు నాటా చాలా ఆసక్తి నెలకొంది. సీజన్ 2లో తీవ్రవాదిగా నెగెటివ్ షేడ్ ఉన్న పాత్రతో సమంత సర్ ప్రైజ్ చేయబోతున్నారని లీకులు అందాయి.

ఫ్యామిలీ మ్యాన్ 2 త్వరలోనే అమెజాన్ ప్రైమ్‌లో స్ట్రీమింగ్ కానుంది. సరిగ్గా సమంత తరహాలోనే ఇప్పుడు దీపిక పదుకొనే కూడా మరో తీవ్రవాదం బ్యాక్ డ్రాప్ సిరీస్ లో జాయిన్ కావడం ఉత్కంఠ పెంచుతోంది. తీవ్రవాదం నేపథ్యంలోని స్పెషల్ ఓపీఎస్ కూడా ఫ్యామిలీ మ్యాన్ అంత పాపులర్ సిరీస్.. ఇది కూడా పెద్ద హిట్టయ్యింది.. స్క్రీన్ టైమ్ ఆద్యంతం ఇంట్రెస్టింగ్ గా యంగేజ్ చేస్తుంది. ఇప్పుడు స్పెషల్ ఓపీఎస్ సీజన్ 2లో దీపిక పదుకొనే చేరారు? అనగానే అభిమానుల్లో ఒకటే ఆసక్తి నెలకొంది. దీపిక ఇంతకు ముందే యుఎస్ టాలెంట్ ఏజెన్సీ ఐసిఎమ్ తో దీపికా పదుకొనే ఓ ఒప్పందంపై సంతకం చేశారు. రిటర్న్ ఆఫ్ క్జాండర్ కేజ్ లో విన్ డీజిల్– డోన్నీ యెన్ – రూబీ రోజ్ లతో పాటు దీపికా పదుకొనే హాలీవుడ్‌లోకి అడుగుపెట్టింది. ఇప్పుడు ఐసిఎమ్ రూపొందిస్తున్న స్పెషల్ ఓపీఎస్ 1.5 హిమ్మత్ స్టోరీకి దీపిక సంతకం చేసింది. నీరజ్ పాండే ఈ సిరీస్ ని తెరకెక్కిస్తున్నారు. డిస్నీ హాట్ స్టార్ లో ఈ సిరీస్ స్ట్రీమింగ్ కానుంది.

## ప్రభాస్.. దీపికా పదుకొణె.. రెండు సీక్రెట్లు!



రెబల్ స్టార్ ప్రభాస్ గతంలో ఎన్నడూ లేనంత దూకుడును ప్రదర్శిస్తున్నాడు. మనోడి టైం టేబుల్ చూస్తుంటే.. రోజుకు 24 గంటలు సరిపోవట్లేదు అనేవారి జాబితాలో చేరిపోయేట్టున్నాడు! అంత హెక్టిక్ షెడ్యూల్ తో వరుస సినిమాలు ప్రకటించాడు. షూట్ కూడా అదేవిధంగా కొనసాగుతోంది. మన డార్లింగ్ అప్ కమింగ్ మూవీ 'రాధేశ్యామ్'. రాధాకృష్ణ దర్శకత్వంలో తెరకెక్కుతున్న ఈ మూవీ ప్రస్తుతం ఫినిషింగ్ స్టేజ్ లో ఉంది. ఈ సినిమా పూర్తికాకుండానే.. సెన్సేషన్ డైరెక్టర్ ప్రశాంత్ నీల్ కాంబోలో 'సలార్' స్టార్ట్ చేసేశాడు. ఇటీవలే కొబ్బరికాయ కొట్టిన ఈ మూవీ రెగ్యులర్ షూట్.. అతి త్వరలో ప్రారంభం కాబోతోంది. ఈ చిత్రం కోసం 60 రోజులపాటు కంటిన్యూస్‌గా షూటింగ్‌లో పాల్గొంటాడు ప్రభాస్. ఇక ఈ రెండు సినిమాలు లైన్లో ఉండగానే.. ప్రతిష్టాత్మకంగా తెరకెక్కనున్న పౌరాణిక చిత్రం 'ఆదిపురుష్'ను తెరపైకి తెచ్చాడు. ఈ సినిమా కోసం కూడా తన కాల్షీట్ నుంచి 60 రోజులు కేటాయించాడు రెబల్ స్టార్. ఈ రెండు సినిమాలను వచ్చే సెప్టెంబర్ నాటికి కంప్లీట్ చేయాలనే టార్గెట్ తో పక్కా ప్రణాళిక రూపొందించుకున్నాడు. ఈ మూడు సినిమాలతో పాటు సెట్స్ పైకి రాబోతున్న మరో మూవీ నాగ్ అశ్విన్ సైన్స్ ఫిక్షన్. బాలీవుడ్ నటి దీపికా పదుకొణెతో ప్రభాస్ రొమాన్స్ చేయబోతున్న ఈ చిత్రంపై కూడా అభిమానుల్లో అప్పుడే అంచనాలు మొదలయ్యాయి. భారీ బడ్జెట్ తో తెరకెక్కబోతున్న ఈ మూవీ గురించి ఇంట్రెస్టింగ్ ట్వీట్ చేశాడు దర్శకుడు. ప్రస్తుతం ఈ మూవీ ప్రీ ప్రొడక్షన్ దశలో ఉంది. ఈ ప్రాజెక్టు గురించి సంక్రాంతి తర్వాత అద్దిరిపోయే అప్డేట్ ఇస్తానని చెప్పాడు దర్శకుడు నాగ్ అశ్విన్. అయితే.. లేటెస్ట్ గా స్పందించిన నాగ్ అశ్విన్.. రెండు అప్డేట్స్ ఇవ్వబోతున్నానని ట్వీట్ చేశాడు. అందులో ఒకటి జనవరి 29న మరొకటి ఫిబ్రవరి 26 న అని ఫ్యాన్స్‌లో ఉత్కంఠ రేకెత్తించాడు. దీంతో.. ఆ రెండు అప్డేట్స్ ఏమై ఉంటాయబ్బా? అని ఆలోచనలో పడిపోయారు అభిమానులు. అయితే.. మెజారిటీ మెంబర్స్ థింక్ చేస్తున్నది ఏమంటే.. ఒక అప్డేట్ షూటింగ్ ప్రారంభం గురించి కావొచ్చని అనుకుంటున్నారు. ఇక రెండో అప్డేట్ సినిమా టైటిల్ కావొచ్చని ఊహిస్తున్నారు. ఇంకా పేరు పెట్టని ఈ చిత్రంలో బాలీవుడ్ లెజెండ్ అమితాబ్ బచ్చన్ కీలక పాత్రలో కనిపించనున్నారు. ప్రముఖ నిర్మాత అశ్వనీదత్ ఈ ప్రతిష్టాత్మక ప్రాజెక్టును నిర్మిస్తున్నారు.

## కొరియన్ మూవీ రీమేక్‌లో విక్టరీ వెంకటేష్..?



కెరీర్ స్టార్టింగ్ నుంచి వైవిధ్యమైన సినిమాలు విలక్షణమైన పాత్రలు ఎంచుకుంటూ వస్తున్న విక్టరీ వెంకటేష్ ఇప్పుడు ''నారప్ప'' సినిమాతో వస్తున్నాడు. శ్రీకాంత్ అడ్డాల దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రాన్ని సురేష్ ప్రొడక్షన్స్ బ్యానర్ పై సురేష్ బాబు మరియు కలైపులి ఎస్.థాను సంయుక్తంగా నిర్మిస్తున్నారు. ఇది సూపర్ హిట్ తమిళ మూవీ 'అసురన్' కి రీమేక్ గా తెరకెక్కుతోంది. ఈ సినిమాని సమ్మర్ లో రిలీజ్ చేయడానికి ప్లాన్ చేస్తున్నారు. కంటెంట్ నచ్చితే రీమేక్ సినిమాలు చేయడానికి ఎప్పుడూ ముందుండే వెంకీ.. మరో రీమేక్ లో నటించనున్నాడని ఫిలిం సర్కిల్స్ లో టాక్ వినిపిస్తోంది. సురేష్ ప్రొడక్షన్స్ అధినేత దగ్గుపాటి సురేష్ బాబు ఇటీవల కొరియన్ భాషకు చెందిన 'లక్కీ కీ' అనే సినిమాను రీమేక్ చేయనున్నట్లు అధికారికంగా ప్రకటించిన సంగతి తెలిసిందే. 2016లో దక్షిణ కొరియాలో కామెడీ అండ్ క్రైమ్ ఎంటర్?టైనర్ సినిమాగా వచ్చిన 'లక్కీ కీ' మంచి విజయం సాధించింది. ఈ మూవీకి సంబంధించిన అన్ని భారతీయ భాషల రీమేక్ హక్కులు సొంతం చేసుకున్నామని.. పాపులర్ హీరో అండ్ డైరెక్టర్‌తో ఈ సినిమా చేయనున్నట్లు సురేష్ ప్రొడక్షన్స్ ట్విట్టర్ ద్వారా పేర్కొంది. ఈ చిత్రాన్ని సురేష్ ప్రొడక్షన్స్, గురు ఫిలిమ్స్ కలిసి నిర్మించనున్నారు. అయితే ఈ కొరియన్ రీమేక్ లో విక్టరీ వెంకటేష్ హీరోగా నటించనున్నాడని వార్తలు వస్తున్నాయి. ఇందులో నిజమెంతో తెలియాలంటే అధికారిక ప్రకటన వచ్చే వరకు ఆగాల్సిందే. కాగా సురేష్ ప్రొడక్షన్స్, గురు ఫిల్మ్ సంయుక్తంగా ఇంతకముందు 'ఓ బేబీ' సినిమాను నిర్మించారు. నందిని రెడ్డి దర్శకత్వంలో సమంత అక్కినేని ప్రధాన పాత్రలో వచ్చిన ఈ చిత్రం కొరియన్ 'మిస్ గ్రానీ' ఆధారంగా రూపొందించారు. ఇప్పుడు మరో కొరియన్ మూవీ 'లక్కీ కీ' కోసం సురేష్ ప్రొడక్షన్స్ మరియు గురు ఫిల్మ్స్ కలుస్తున్నాయి.

## విక్టోరియా సీక్రెట్స్.. బుల్లితెర నటి వీరవిహారం!?




మోడల్ కం టీవీనటి కరిష్మా తన్నా పరిచయం అవసరంలేదు. ఈ భామ నాగార్జున సినిమాలో ఇంతకుముందు అతిథి పాత్రలో మెరిసింది. బాలీవుడ్ లో గ్రాండ్ మస్తీ.. సంజు వంటి చిత్రాల్లో అద్భుత నటనతో మైమరిపించింది. ప్రస్తుతం సురాజ్ పే మంగళ్ బరీ అనే చిత్రంలో అతిథిగా నటిస్తోంది. అలాగే లాహెూర్ కాన్ఫిడెన్షియల్ అనే థ్రిల్లర్ మూవీలోనూ నాయికగా నటిస్తోంది. కరిష్మా తన్నా ఇన్‌స్టాగ్రామ్ లో చాలా యాక్టివ్ గా ఉన్నారు. బికినీ బీచ్ సెలబ్రేషన్స్.. విహారయాత్రలకు సంబంధించిన ఫోటోల్ని రెగ్యులర్ గా అప్ డేట్ చేస్తుంటుంది. ఇకపోతే కరిష్మా ప్రఖ్యాత లోదుస్తుల బ్రాండ్ విక్టోరియా సీక్రెట్స్ కి ప్రచారకర్తగా ఉంది. నాగిన్ 3 నటి లోదుస్తుల ప్రచారానికి బుల్లితెర ఆడియెన్ స్పెల్ బౌండ్ అయిపోతున్నారు. ఇంతకుముందు ఇలానే ప్రఖ్యాత జువెలరీ బ్రాండ్‌కి ప్రచారం చేస్తూ.. సోషల్ నెట్వర్కింగ్ సైట్ లో ఓ ఆసక్తికర ఫోటోని షేర్ చేయగా అది అభిమానుల్లో హాట్ టాపిక్ గా మారింది. ఆ ఫోటోలో తన ఎంగేజ్‌మెంట్ రింగ్ ధరించి కనిపించడం ఆమె అభిమానులకు ఆసక్తి కలిగించింది. దీంతో కరిష్మా తన్నా నిశ్చితార్థం జరిగిందా? ఒకటే ఆరాలు మొదలయ్యాయి. అయితే అది ఓ ప్రముఖ ఆభరణాల బ్రాండ్ కు సంబంధించిన ప్రకటన అని ఆ తర్వాత తెలిసింది. అయితే అప్పటికే తన అనుచరులు చాలా మంది తన భాగస్వామి ఎవరో చెబుతారా? అంటూ ప్రశ్నించారు. నిజంగా నిశ్చితార్థం జరిగిందా? అంటూ తరచి తరచి ప్రశ్నలతో ఉక్కిరి బిక్కిరి చేశారు. కరిష్మా తన్నా తన కెరీర్ను 2001 సంవత్సరంలో ప్రముఖ టెలివిజన్ సీరియల్ క్యుంకి సాస్ భీ కబీ బహు థితో ప్రారంభించింది. నాగార్జున – ఏక్ యోధా.. నాగిన్ 3.. ఖయామత్ కి రాత్ షోలలో తన పాత్రలకు ప్రసిద్ధి చెందింది. టెలివిజన్ సీరియల్స్ కాకుండా.. నాచ్ బలియే ఝలక్ దిక్ లాజా... జరా నాచ్కే దిఖా వంటి అనేక రియాలిటీ సిరీస్ లలో భాగమైంది. ఖత్రోన్ కే ఖిలాడి తాజా సీజన్ ను కూడా గెలుచుకుంది. రణబీర్ కపూర్ నటించిన సంజు... గ్రాండ్ మస్తీలతో సహా కొన్ని హిందీ చిత్రాలలో కూడా నాయికగా నటించింది.

### రిలీజ్ డేట్ లీక్ చేసిన ఐరిష్ నటి?

యంగ్ టైగర్ ఎన్టీయార్, మెగాపవర్ స్టార్ రామ్‌చరణ్ హీరోలుగా దర్శకధీరుడు రాజమౌళి రూపొందిస్తున్న చిత్రం ఆర్ఆర్ఆర్. ఈ సినిమా విడుదల కోసం దేశవ్యాప్తంగా ఉన్న సినీ ప్రేక్షకులు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. ఈ సినిమాలో ఓ కీలక పాత్ర చేస్తున్న ఐరిష్ నటి అలిసన్ డూడీ పొరపాటున చిత్ర విడుదల తేదీని సోషల్ మీడియాలో పోస్ట్ చేసిందట. ఆర్ఆర్ఆర్ సినిమా 2021, అక్టోబర్ 8న విడుదల కాబోతున్నట్టు అలిసన్ డూడీ ఇన్‌స్టాగ్రామ్‌లో ఓ పోస్ట్ పెట్టిందట.

## రాజమౌళికి హీరోయిన్ షాక్.. సరిదిద్దే ప్రయత్నం.. అప్పటికే నష్టం జరిగిపాయె..!



ఇప్పుడు ప్రపంచ వ్యాప్తంగా సినీ ప్రేక్షకులు ఎదురు చూస్తున్న సినిమాల్లో ముందు వరసలో ఉంటుంది. జక్కన్న స్టాంప్ వాల్యూ అలాంటిది మరి! రామ్ చరణ్ – ఎన్టీఆర్ హీరోలుగా నటిస్తున్న ఈ చారిత్రక సినిమాపై ఆడియన్స్ లో ఎన్నో అంచనాలున్నాయి. ఇటీవల రిలీజైన టీజర్లకు వచ్చిన విశేష స్పందనే ఆ విషయం తెలియజేసింది. దీంతో.. సినిమా ఎప్పుడెప్పుడు విడుదలవుతుందా? అని వరల్డ్ వైడ్ గా ఫ్యాన్స్ ఎదురు చూస్తున్నారు. ఇలాంటి టైంలో జక్కన్నకు షాకిచ్చింది హీరోయిన్. మన్యం వీరులు అల్లూరి సీతారామరాజు కొమరం భీం జీవితాలను స్పృశిస్తూ.. కాస్త కల్పితాన్ని యాడ్ చేసి ఈ చిత్రాన్ని తెరకెక్కిస్తున్నాడు రాజమౌళి. ఈ సినిమాలో చరణ్ అల్లూరి గా.. తారక్ భీమ్ పాత్రలో నటిస్తున్నారు. ఐదు భాషల్లో రాబోతున్న ఈ భారీ సినిమాను.. డీవీవీ దానయ్య నిర్మిస్తుండగా.. కీరవాణి సంగీతం అందిస్తున్నారు. ఈ చిత్రం షూటింగ్ ప్రారంభమై దాదాపు రెండేళ్లు గడిచింది. అయితే.. కొవిడ్ ఇతరత్రా సమస్యల కారణంగా షూటింగ్ జాప్యమవుతూ వస్తోంది. ఇంకా.. ఈ సినిమాలో ప్రధాన ఘట్టాలను షూట్ చేయనేలేదు. లాక్ డౌన్ కారణంగా చిత్రీకరణ నిలిచిపోవడం.. ఆ తర్వాత రాజమౌళి ఫ్యామిలీతోపాటు లేటెస్ట్ గా రామ్ చరణ్ వరకు కరోనా బారిన పడడం వంటి కారణాలు చాలా ఉన్నాయి. ఇలాంటి పరిస్థితుల కారణంగా.. ఈ సినిమా విడుదల రెండు సార్లు వాయిదా పడింది. ఈ చిత్రాన్ని 2020 జూలై 30న విడుదల చేస్తామని షూటింగ్ ఆరంభంలోనే ప్రకటించింది యూనిట్. కానీ.. చిత్రీకరణ పూర్తి కాకపోవడంతో మరోతేదీని ప్రకటించింది. 2021 జనవరి 8న రిలీజ్ అవుతుందని జక్కన్న వెల్లడించాడు. కానీ.. అది కూడా సాధ్యం కాలేదు. దీంతో.. సినిమా ఎప్పుడు రిలీజ్ అవుతుందా? అని ఫ్యాన్స్ ఈగర్ గా వెయిట్ చేస్తున్నారు. ఇలాంటి సమయంలో దర్శకుడికి భారీ షాకిచ్చింది లేడీ స్కాట్. ఈ సినిమాలో లేడీ స్కాట్గా చేస్తున్నారు హాలీవుడ్ నటి అలీసన్ డూడీ. ఆమె లేటెస్ట్ గా తన ఇన్స్టాగ్రామ్ అకౌంట్లో గురించి ఓ పోస్ట్ చేసింది. అయితే.. అది మామూలు విషయం కాదు. ఆ సినిమా రిలీజ్ డేట్ గురించింది. యూనిట్ అధికారికంగా ప్రకటించకముందే.. అక్టోబర్ 8న విడుదల కాబోతోందని రాసుకొచ్చింది అలీసన్. అయితే.. చేసిన పొరపాటు ఏంటో గుర్తించిన అలీసన్ డూడీ వెంటనే తన పోస్ట్ డెలీట్ చేసింది. కానీ.. అప్పటికే జరగాల్సిన నష్టం జరిగిపోయింది. మనోళ్లు కంప్యూటర్ కన్నా స్పీడు కదా.. ఆమె పోస్టు డెలీట్ చేసే లోపే .. స్క్రీన్ షాట్స్ కొట్టేశారు. సోషల్ మీడియాలో వేసేశారు. ఇప్పుడీ న్యూస్ వైరల్ అవుతోంది. మరి జక్కన్న ఏం చేస్తాడు? అదే రోజున సినిమా రిలీజ్ చేస్తాడా? మరో డేట్ ను ప్రకటిస్తాడా? అన్నది చూడాలి.

## చిరుతో ఫొటో.. నాగ్‌తో వీడియో.. సోహెల్ కథ మస్తుగుంది!



బిగ్ బాస్–4 సీజన్ విజేతతో సమానంగా క్రేజ్ దక్కించుకున్న కంటిస్టెంట్ సోహెల్. గ్రాండ్ ఫినాలెలో అమౌంట్ తీసుకొని టైటిల్ రేస్ నుంచి డ్రాప్ అయిన సోహెల్ సంచలనం సృష్టించాడు. సీజన్ ముగిసింది.. హడావిడి కూడా తగ్గింది. అయితే.. సరిగ్గా రెండు నెలల తర్వాత మళ్లీ సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాడు సోహెల్. బిగ్ బాస్ టైటిల్ పోరులో ముగ్గురు కంటిస్టెంట్లు మిగిలారు. ఆ సమయంలో హోస్ట్ నాగార్జున 20 లక్షల ఆఫర్ ప్రకటించాడు. ఈ అమౌంట్ తీసుకొని టైటిల్ పోరు నుంచి వైదొలగొచ్చని చెప్పాడు. కానీ.. ఎవ్వరూ ముందుకు రాలేదు. అయితే.. కాసేపటి తర్వాత మరో ఐదు లక్షలు పెంచి మొత్తం రూ.25 లక్షలు చేశాడు నాగ్. దీంతో.. సోహెల్ ఆ ఛాన్స్ అందుకున్నాడు. చివరకు అభిజిత్ నాల్గో సీజన్ విజేతగా నిలవగా.. అఖిల్ రన్నర్గా మిగిలిపోయాడు. అయితే.. సోహెల్ డబ్బులు తీసుకొని టైటిల్ రేస్ నుంచి వైదొలగడంపై విమర్శలు వచ్చాయి. ఆ తర్వాత.. సోహెల్ సినిమా తీస్తానని చెప్పడం.. చిరంజీవి క్యారెక్టర్ అడగడం వంటి విషయాలన్నీ వైరల్ అయ్యాయి. కాగా.. ఇటీవల నాగార్జున చిరంజీవిని కలిశాడు. నాగార్జునను కలిసిన సోహెల్.. ఆ సందర్భానికి సంబంధించిన వీడియోలను షేర్ చేశాడు. నాగార్జునతో ఉన్న సమయం చెప్పిన మాటలను తలుచుకుంటూ ఎమోషనల్ అయ్యాడు. 'మీ విలువైన సమయాన్ని ఇచ్చినందుకు థ్యాంక్స్.. మీ సూచనలు ఎప్పుడూ ఫాలో అవుతా'నంటూ చెప్పుకొచ్చాడు సోహెల్. ఇక మెగాస్టార్ ఇంట్లో సోహెల్ చేసిన సందడి అంతా ఇంతా కాదు. అందుకు సంబంధించిన ఫొటోలను షేర్ చేశాడు. చిరంజీవి రెండు గంటల విలువైన సమయాన్ని ఇచ్చారని చెప్పాడు. ఈ సందర్భంగా అంజనా దేవీ సురేఖ ఆశీర్వాదం తీసుకున్నాడు సోహెల్. మెగాస్టార్ ఎన్నో గొప్ప గొప్ప సూచనలు ఇచ్చారన్న సోహెల్.. 'జీవితానికి సరిపోయే మంచి మాటలు చెప్పారు' అని ఎమోషనల్ అయ్యాడు. ఇప్పుడు ఈ ఫొటోలు వీడియో సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి.

Printed,Published & Owned by: Sajja Dhananjaya Sarath, Printed at Unyted Publications from H.no.# 5+-61-3,Rajendra Nagar,Seethampeta,Visakhapatnam-16,Published at H.No. 5+-61-3,Rajendra Nagar,Seetham peta, Visakha patnam-16, Andhrapradesh,India. Editor: Sajja Dhananjaya Sarath. RNI:APTEL/2008/25531,Permitted for posting under concession rates of postage, Postal Registration No. VJ/189/2017-19,Email.editor.prajapalana@gmail.com